

కార్తీక పౌర్ణమి సందర్భంగా జమ్మలమడుగు శివాలయంలో పూజలు నిర్వహిస్తున్న భక్తులు


# సూర్య

17 వ వసంతంలోకి

వైయస్సార్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

మంగళవారం 28 నవంబర్ 2023 : పేజీలు 11


# "ఆడుదాం ఆంధ్ర" కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

**-ఆడుదాం ఆంధ్రా క్రీడా సంబరానికి నేటి నుంచి జిల్లాలో రిజిస్ట్రేషన్లు ప్రారంభం**

**- జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్**

**అన్నమయ్య బ్యూరో, మేజర్ న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆడుదాం ఆంధ్ర క్రీడా సంబరానికి నేటి నుంచి జిల్లాలో రిజిస్ట్రేషన్లు ప్రారంభం అయినట్లు జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్ తెలిపారు. సోమవారం రాయచోటి కలెక్టరేట్లో జిల్లాలో డిసెంబర్ 15 నుంచి చేపట్టనున్న ఆడుదాం ఆంధ్ర క్రీడోత్సవాల నిర్వహణపై జిల్లా కలెక్టర్ పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి ప్రత్యేక శ్రద్ధతో రాష్ట్రవ్యాప్తంగా ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాలను ప్రతిష్టాత్మకంగా చేపట్టారు. ఇందుకు సంబంధించి జిల్లాలో నేటి నుంచి రిజిస్ట్రేషన్లు ప్రారంభం అయినాయి. ప్రతి సచివాలయం పరిధిలో వాలంటీర్లు రిజిస్ట్రేషన్ చేయడం జరుగుతోంది. జిల్లాలోని 501 సచివాలయాల పరిధిలో డిసెంబర్ 15 నుంచి క్రీడల నిర్వహణకు శ్రీకారం చుట్టడం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరిని క్రీడల ద్వారా ఆరోగ్యకరమైన జీవన శైలిని ప్రోత్సహించడమే ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం. ప్రతిభావంతులైన క్రీడాకారులను కనుగొని వారిని పెద్ద వేదికకు పరిచయం చేయడం క్రీడా నైపుణ్యాన్ని ప్రోత్సహించేందుకు ప్రభుత్వం ఈ ప్రతిష్టాత్మక కార్యక్రమాన్ని చేపట్టింది. 15 ఏళ్లు పైబడిన ఆసక్తి కలిగిన వారు వెబ్ సైట్, యాప్ ద్వారా నమోదు చేసుకోవచ్చునని చెప్పారు. సచివాలయ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు క్రీడల నిర్వహణ ఉంటుందని ఇందు లో పురుషులు, మహిళల కు విడివిడిగా క్రీడలు నిర్వహిస్తారని తెలిపారు. డిసెంబర్ 15 నుంచి 2024 ఫిబ్రవరి




మిగతా 2లో

**-15 సంవత్సరాలు నిండిన వారు ఆన్ లైన్ లో పేర్లు నమోదు చేసుకోవాలి**

**- కలెక్టర్ వి.విజయ్ రామరాజు**

**కడప, మేజర్న్యూస్:** రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రత్యేక శ్రద్ధతో.. రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న "ఆడుదాం ఆంధ్ర"క్రీడోత్సవాలను జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు అధికారులను అదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని స్పందన హాలులో.. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న "ఆడుదాం ఆంధ్ర" క్రీడోత్సవాల నిర్వహణపై జిల్లా కలెక్టర్ వి.విజయరామరాజు.. మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 15 ఏళ్లు పైబడిన అన్ని వయసుల వారిని క్రీడలలో భాగస్వామ్యం చేయడం ద్వారా శారీరక, మానసిక దృఢత్వం, ఆనందాన్ని సొంతం చేసుకోవడం, క్రీడా సంస్కృతిని విస్తృతం చేసే దిశగా ప్రభుత్వం అడుగులేస్తోందన్నారు. అందుకోసం.. రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ స్థాయి నుండి.. రాష్ట్ర స్థాయి వరకు.. వివిధ దశల్లో క్రీడా పోటీలను నిర్వహిస్తోందన్నారు. అందులో భాగంగా పురుషులు, మహిళల కోసం 5 విభాగాల్లో వేర్వేరుగా క్రీడా పోటీలు నిర్వహిస్తోందన్నాను. బ్యాడ్మింటన్, క్రికెట్, కబడ్డీ, ఖో-ఖో, వాలీబాల్ లతో పాటు అన్ని స్థాయిలలో మూడు అదనపు గేమ్‌లను కవర్ చేస్తుందన్నారు. 3%ఖ% మారథాన్, యోగా, టెన్నికాయిట్ ఆ ప్రాంతంలోని ప్రసిద్ధ సాంప్రదాయ ఆటలను.. గ్రామ సచివాలయ, మండల, నియోజకవర్గ, జిల్లా, రాష్ట్రస్థాయిల్లో నిర్వహించడం జరుగుతోందన్నారు. క్రీడాకారులు సంబంధిత గ్రామ/వార్డు సచివాలయాల నివాసంగా ఉండాలన్నారు. అలాగే. వారి ఆధార్ కార్డ్ లేదా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జారీ చేసిన ఏదైనా గుర్తింపు కార్డుతో పోటీలకు నమోదు చేసుకోవచ్చన్నారు. మండల స్థాయిలో అన్ని సచివాల యాల పరిధిలో జరిగే.. క్రీడా పోటీలను సోషల్ మీడియా, లోకల్ ఛానెల్స్, ప్రెస్ ద్వారా విస్తృత ప్రచారం జరిగేలా.. చర్యలు చేపట్టాలన్నారు. మండల స్థాయిలో నిర్వహించిన పోటీల్లో విజేతలకు నియోజకవర్గాల

మిగతా 2లో



# వైభవంగా గంధోత్సవం



**-పెద్ద దర్గాలో గంధాన్ని సమర్పించిన పీఠాధిపతి**

**-పాల్గొన్న డిప్యూటీ సీఎం అంజాద్ భాష, సంగీత ప్రముఖులు ఏఆర్ రెహామాన్**

**కడప, మేజర్న్యూస్:** దేశంలోనే ప్రసిద్ధ సూఫీ ఆధ్యాత్మిక, పర్యాటక కేంద్రమైన కడప, అమీన్‌పీర్ పెద్దుదర్గాలో వెలసిన హజరత్ సూఫీ సరమస్త్సాని చల్లాకష్ ఖ్వాజా సయ్యద్‌షా ఆరీఫుల్లా మొహమ్మద్ మహమ్మదుల్ హుసేనీ చిస్టివుల్ ఖాద్రి ఉరుసు ఉత్సవాలు శనివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. అమీన్ పీర్ దర్గా ఉరుసు మహెూత్సవం ఆదివారం పెద్దదర్గాలో సూఫీ సర్ మస్త సాని చిల్లా కష్

మిగతా 2లో

## స్పందన గ్రీవెన్స్ డే నిర్వహించిన యస్పీ కృష్ణారావు



**రాయచోటి టౌన్, మేజర్న్యూస్ :** ప్రజా సమస్యల పరిష్కార వేదిక స్పందనలో వచ్చే ఫిర్యాదులపై సకాలంలో స్పందించి చట్ట ప్రకారం యుద్ధప్రాతిపదికన పరిష్కారం చూపాలని, ఆయా అర్జీలకు ప్రాధాన్యత ఇచ్చి నిర్ణీత సమయంలోగా విచారించి బాధితులకు న్యాయం జరిగేలా చూడాలని, ఫిర్యాదులు పునరావృతం కాకూడదని జిల్లా ఎస్పీ కృష్ణారావు జిల్లా పోలీసు అధికారులకు ఆదేశించారు. సోమవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో స్పందన కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజల నుండి వారి సమస్యలను జిల్లా ఎస్పీ అడిగి తెలుసుకున్నారు.

మిగతా 2లో

# ప్రజా సంక్షేమమే జగనన్న లక్ష్యం

## -జెసిఎస్ కన్వీనర్ పార్నపల్లి కిషోర్, కౌన్సిలర్ శైలజ



**పులివెందుల మేజర్ న్యూస్:** ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ప్రజలకు సంక్షేమ పథకాలు అందిస్తూ, అన్ని వర్గాల వారికి సముచిత న్యాయం చేస్తూ పాలన సాగిస్తున్నారని జెసిఎస్ కన్వీనర్ పార్నపల్లి కిషోర్ కౌన్సిలర్ శైలజ పేర్కొన్నారు ఈ కార్యక్రమాల్లో భాగంగా సోమవారం స్థానిక మిస్సమ్మ బంగ్లా సచివాలయం పరిధిలోని గర్ల్స్ హై స్కూల్ సమీపం నందు"ఆంధ్రప్రదేశ్ కు జగనే ఎందుకు కావాలంటే" కార్యక్రమం లో భాగంగా ఇంటి ఇంటికి వెళ్లి జగనన్న సంక్షేమ పథకాలు నెరవేర్చిన హామీల గురించి ప్రజలకు వివరించిన జే సి యస్ కన్వీనర్, కౌన్సిలర్ పార్నపల్లి కిషోర్, కౌన్సిలర్ గాజుల శైలజ,వైసీపీ సీనియర్ నాయకులు ఎర్వ వెంకట సుబ్బయ్య, బ్యాటరీ ప్రసాద్, దబ్బయ్య సచివాలయం కన్వీనర్ జయ చాగలేటిలు, రఫీ, ఇంతియాజ్ మరియు గృహ సారథులు తదితరులు పాల్గొన్నారు.

# రామాలయ అభివృద్ధికి ప్రభుత్వ స్థలం కేటాయించండి



**యర్రగుంట్ల మేజర్ న్యూస్:** నగరంలోని శ్రీరాములపేట నందు గల రామాలయాన్ని నిర్వహించుటకు ఎటువంటి ఆసరా లేనందున శ్రీరాములపేట వాసులు సోమవారం మున్సిపల్ కమిషనర్ పగడాల జగన్నాథ్‌కి రామాలయ నిర్వహణకు ప్రభుత్వ స్థలం కేటాయిస్తే , ఆ స్థలంలో దాతల సహాయంతో రేకుల షెడ్లు గాని కాంప్లెక్స్ గాని కట్టి వాటిపై వచ్చిన ఆదాయాన్ని రామాలయ అభివృద్ధి కొరకు ధూప దీప నైవేద్యాల కొరకు వినియోగిస్తామని కాలనీవాసులు వినతిపత్రం అందజేశారు.వినపత్రం అందజేసిన వారిలో రాజా, హనుమాన్ రెడ్డి, మూలె రామాంజనేయరెడ్డి, శంకర్, సాయి కిరణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# యస్సీ ఎస్టీ బీసీ కాలనీల్లో పారిశుద్ధ్య పనులు చేయాలి



**జమ్మలమడుగు మేజర్ న్యూస్:** జమ్మలమడుగు మున్సిపాలిటీ పరిధిలోనీ ఏడవ వార్డులో పారిశుధ్య సమస్యలను వెంటనే పరిష్కరించాలని రెవెన్యూ డివిజనల్ అధికారి శ్రీ శ్రీనివాసుల కి బిజెపి ఆధ్వర్యంలో వినతి పత్రం సమర్పించారు.ఈ సందర్భంగా బిజెపి యస్సీ మోర్చా నాయకులు మేకల ఆంజనేయులు మాట్లాడుతూ సైడ్ కాలువల్లో పూడిక తీయని కారణంగా దుర్వాసన వస్తుందనీ,దోమల నివారణకు ఫాగింగ్ చేయాలని, నిలువ ఉన్న నీళ్లలో గంబుషియా చేపలు వదలాలని ముఖ్యంగా యస్సీ ఎస్టీ బీసీ కాలనీల్లో జ్వర పీడితులు ఇంటికొకరు ఉన్నారని తక్షణమే పారిశుద్ధ్య పనులు పూర్తి చేసి ప్రజల ఆరోగ్యాలు కాపాడాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బిజెపి నాయకులు నాగస్వరం యువరాజు,షేక్ షరీఫ్, నాసరీ సునీల్,చంటి తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేటు బస్ ట్రావెల్స్‌లలో అధిక ధరలపై కలెక్టర్ కు ఫిర్యాదు

**ప్రొద్దుటూరు మేజర్ న్యూస్:** స్థానిక పట్టణం లోని ప్రైవేట్ ట్రావెల్స్ యాజమాన్యం నిర్వహిస్తున్న బస్సులలో టిక్కెట్ ధరలు అధికంగా వసూలు చేస్తున్నారని తక్షణమే ప్రైవేట్ ట్రావెల్స్ నిలువు దోపిడీని అరికట్టాలని తెలుగు యువత అధికార ప్రతినిధి నల్లబోతుల నాగరాజు సోమవారం జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. ప్రైవేటు ట్రావెల్స్ యాజమాన్యాల దందాపై గతంలో ఆర్టీఓ అధికారులను కలిసి అధిక చార్జీల వసూళ్ల పై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేస్తూ వినతిపత్రం అందించామన్నారు. కానీ ఆర్టీవో అధికారులు యాజమాన్యాలపై చర్యలు తీసుకోవడంలో నిర్లక్ష్యం వహించారని తెలిపారు. ప్రైవేట్ ట్రావెల్స్ వసూళ్ల పై ఆర్టీవో కు ఫిర్యాదు చేసినా తీసుకోలేదని సోమవారం స్పందన కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ను కలిసి ఫిర్యాదు చేశామన్నారు. క్షణమే ప్రొద్దుటూరు ప్రైవేటు ట్రావెల్స్ యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని కోరుతూ వినతి పత్రం సమర్పించామన్నారు. స్పందించిన జాయింట్ కలెక్టర్ అక్కడే ఉన్న ట్రాన్స్పోర్ట్ అధికారులను పిలిచి అధిక చార్జీల దందాపై చర్యలు తీసుకోవాలని వెంటనే అధిక వసూళ్లను ఆపాలని అధికారులను ఆదేశించినట్లు నల్లపూతుల నాగరాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి జియా ఉద్దీన్, జిల్ల అధికార ప్రతినిధి నేట్లపల్లి శివరాం, జిల్లా కార్యదర్శి ఎమ్మనూరు ఆంజనేయులు, తెలుగు యువత సభ్యులు పాల్గొన్నారు.



# స్పందన గ్రీవెన్స్ డే నిర్వహించిన యస్పీ కృష్ణారావు

**(మొదటి పేజీ తరువాయి)** సోమవారం జరిగిన స్పందన కార్యక్రమంలో 55 మంది ఫిర్యాదు దారులు తమ అభ్యర్థనలను వ్రాత పూర్వకంగా విన్నవించుకున్నారు. ఇందులో ఈ కార్యక్రమంలో కుటుంబం కలహాలు, ఆర్థిక పరమైన నేరాలు, ఆస్తి తగాదాలు, ఇతరత్రా కారణాలతో ఫిర్యాదులు అందాయి. అనంతరం జిల్లా ఎస్పీ ఫిర్యాదు దారులతో ముఖాముఖి ద్వారా సమస్యలను అడిగి తెలుసుకుని, వారి సమస్యలను క్షుణ్ణంగా పరిశీలించి, బాధితులకు న్యాయం జరిగేలా చూస్తానని భరోసా ఇచ్చారు. అలాగే స్పందన కార్యక్రమంలో ఎట్టి పరిస్థితుల్లో కూడా స్పందన ఫిర్యాదుల పట్ల అలసత్వం వహించకూడదని అధికారులను అదేశించారు. వచ్చిన పిర్యాదులపై సంబంధిత అధికారులు తగు చర్యలు తీసుకోవలసిందిగా, ఫిర్యాది దారులకు చట్టపరిధిలో సత్వర న్యాయం అందించాలని, సమస్యలపై తీసుకున్న చర్యల నివేదికను ఎప్పటికప్పుడు పోలీసు ప్రదాన కార్యాలయానికి అందించవలసిందిగా జిల్లా ఎస్పీ పోలీస్ అధికారులను ఆదేశించారు. స్పందన కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులన్నింటిపై చట్ట ప్రకారం విచారణ జరిపి, నిర్దేశించిన గడువులోగా ఫిర్యాదు దారుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించడం జరుగుతుందని ఎస్పీ కృష్ణారావు తెలిపారు.





# వైభవంగా గంధోత్సవం

**(మొదటి పేజీ తరువాయి)**ఆరిఫుల్లా మహమ్మద్ మొహమ్మద్ మొహమ్మద్ ఉల్ చిష్తి ఉల్ ఖాదరి వారి గంధ మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది.ఉరుసు లో భాగంగా మొదటగా సాయంత్రం ఐదు గంటలకు అమీన్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ వార్షికోత్సవం నిర్వహించడం జరిగింది. సాయంత్రం 6 గంటల 15 నిమిషాలకు పీఠాధిపతి గారు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి మలంగ్ షా ను ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి పీరీ పీఠంపై కూర్చో పెట్టారు. రాత్రి 9 గంటలకు గంధ మహోత్సవం ప్రారంభమైంది. పీఠాధిపతి స్వగృహం నుండి గంధకలశం తీసుకొని వచ్చి స్వామివారి మజార్ మీద సమర్పించి ఫతేహా సమర్పించారు. రాత్రి 10 గంటలకు ప్రముఖ ఖవ్వల్ జునేది సుల్తాన్ చే గొప్ప ఖవ్వాలి కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ప్రముఖ సంగీత విద్వాంసుడు ఏఆర్ రెహమాన్ పెద్ద దర్గా ఉరుసు గంధ మహోత్సవంలో పాల్గొన్నారు. ఇందులో డిప్యూటీ సిఎం అంజాద్, ఎఆర్ హమాన్ బాషా, నాయకులు అహమ్మద్ బాషా , ఉమేర్, కార్పొరేటర్లు, నగర ప్రముఖులు ఫకీర్లు ఇతర దర్గాల పీఠాధిపతులు,ఇతర రాష్ట్రాల నుండి వచ్చిన భక్తాదులు పాల్గొన్నారు.





# "ఆడుదాం ఆంధ్ర" కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

**(మొదటి పేజీ తరువాయి)**3 వరకు క్రికెట్, కబడ్డీ ఖోఖో, వాలీబాల్, బ్యాడ్మింటన్ 5 అంశాలలో క్రీడా పోటీలు జరుగుతాయని పేర్కొన్నారు. ఈ ఐదు క్రీడ అంశాలే కాకుండా స్థానికంగా డిమాండ్ మేరకు సాంప్రదాయ క్రీడలను కూడా నిర్వహించడానికి కృషి చేస్తున్నట్లు చెప్పారు. ఈ క్రీడలు ఆడేందుకు అవసరమైన అన్ని క్రీడా సామాగ్రిని ఆయా మండలాలకు తరలించాం. త్వరలో వాటిని సచివాలయాలకు తరలిస్తారు. నేటి ఆధునిక కాలంలో ముఖ్యంగా యువత ఎక్కువగా మొబైల్ లతో కాలక్షేపం చేస్తున్నారు. క్రీడల ద్వారా ఆరోగ్యకరమైన జీవనశైలిని ప్రోత్సహించడం ఆడుదాం ఆంధ్ర ముఖ్య ఉద్దేశం అని కలెక్టరు పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆడుదాం ఆంధ్ర లోగో "కిట్టు" మస్కట్ ను, ప్రచార కరపత్రాలను కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఫర్మన్ అహ్మద్ ఖాన్, మున్సిపల్ కమిషనర్ గంగా ప్రసాద్, జిల్లా స్పోర్ట్స్ అధికారి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

**(మొదటి పేజీ తరువాయి)**స్థాయిలో.. నియోజకవర్గాల వారీగా ఎంపికైన విజేతలకు జిల్లా స్థాయిలో పోటీలు నిర్వహించడం జరుగుతుం దన్నారు. జిల్లాలో ఈ డిసెంబర్ 15 నుండి.. 2024 జనవరి 20వ తేదీ వరకు, అలాగే గ్రామస్థాయిలో విజేతలకు డిసెంబర్ 21వ తేదీ నుండి 2024 జనవరి 4వ తేదీ వరకు 12 రోజుల పాటు మండల స్థాయిలో క్రీడా పోటీలు జరుగుతాయన్నారు. జనవరి 5వ తేదీ నుండి 10వ తేదీ వరకు 5 రోజుల పాటు నియోజకవర్గ స్థాయిలో, జనవరి 11వ తేదీ నుండి 20వ తేదీ వరకు 7 రోజుల పాటు జిల్లా స్థాయిలో... అలాగే జనవరి 26వ తేదీన రాష్ట్ర స్థాయి పోటీలు విశాఖపట్నంలో నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ క్రీడల్లో పాల్గొనే ఔత్సాహికులు డిసెంబర్ 27వ తేదీ నుండి %ఒఒఒ.ఋఒఐబ-ఋఒఋఅఎస్త్రతీఋ.ఖజూ.స్త్రశీజ.ఱఅ% ద్వారా ఆన్ లైన్లో కానీ, 1902 నెంబర్ కు కాల్ చేసి గానీ లేదా గ్రామ వాలంటీర్ల ద్వారా డోర్ టు డోర్ క్యాంపెయిన్ లో గానీ రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చన్నారు. టోర్నమెంట్‌లను వేదికల వద్ద నిర్వహించడానికి ఆర్గనైజింగ్ కమిటీలు మరియు టోర్నమెంట్‌ల నిర్వహణకు సాంకేతిక కమిటీలు ప్రతి గ్రామం/వార్డు సెక్రటేరియట్ స్థాయి/మండల స్థాయి/అసెంబ్లీ నియోజకవర్గ స్థాయి/జిల్లా స్థాయిలో ఇప్పటికే ఏర్పాట్లు సన్నద్ధం చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.

# గీతాశ్రమంలో ఘనంగా కోటి దీపోత్సవం

**ప్రొద్దుటూరు మేజర్ న్యూస్:** స్థానిక శ్రీకృష్ణ గీతాశ్రమంలో శివ దర్శనానంద సరస్వతి మాతాజీ ఆధ్వర్యంలో, దేవాదాయ ధర్మాదాయ శాఖ సహకారంతో కోటి దీపోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా పెద్ద సంఖ్యలో మహిళలు ఈ కార్యక్రమంలో బాగా స్వాములయ్యారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి పాల్గొని ప్రత్యేక హారతి నిర్వహించారు. ఈ సందర్భంగా పూర్ణకుంభ స్వాగతం, పరమశివుని పల్లకి ఊరేగింపు, జ్యోతి ప్రజ్వలన, వైదిక మంత్ర పఠనం, సాంస్కృతిక కార్యక్రమాలు, లింగాభిషేకం, అష్టోత్తర శత నామావళి మరియు బిల్వార్చన, మాతాజీ వారిచే ప్రవచనం, సప్తహారతులు, మహానీరాజనం, జ్వాలా తోరణం, కోటి దీపోత్సవం, ప్రసాద వితరణ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవా దేవాలయ శాఖ అసిస్టెంట్ కమిషనర్, వివో శంకర్ బాలాజీ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా శ్రీచౌడేశ్వరి దేవి అమ్మ వారి అలంకరణ



**వీరబల్లి మేజర్ న్యూస్:** అన్నమయ్య జిల్లా వీరబల్లి మండలం మట్లి గ్రామం తొగటపల్లిలో ఉండే శ్రీ చౌడేశ్వరి దేవి గుడి నందు కార్తీక పౌర్ణమి శుభ సందర్భముగా దీపారాంకరణ అమ్మవారి అలంకరణ ఊయల సేవ ఏర్పాటు చేయడం జరిగింది ఈ పౌర్ణమి శుభకార్యములోని భక్తాదులు అందరు పాల్గొని కార్తీక పౌర్ణమి పండుగను జయప్రదం చేయడం జరిగినది.

## భక్తిశ్రద్ధలతో అయ్యప్ప స్వామి అంబలం పూజ



**జమ్మలమడుగు మేజర్ న్యూస్:** మండల పరిధిలోని గండికోట గ్రామ సమీపంలో వెలిసిన శ్రీ రామగిరి అభయాంజనేయ స్వామి అన్నదాన సత్రం నందు సోమవారం రాత్రి అయ్యప్ప స్వామికి అంబలం పూజ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. దేవస్థానం ఆధ్వర్యంలో ప్రత్యేకంగా అలంకరించిన మండపంలో అయ్యప్ప స్వామి ఉత్సవ మూర్తికి అభిషేకాలు, 18 మెట్ల పడిపూజను వైభవంగా చేశారు. గురుస్వాములు పద్మనాభ ఆచారి, అశోక్, సునీల్, గురు శేఖర్ ల చేతుల మీదుగా త్రిముఖ మండపాలు ఏర్పాటు చేసి 18 మెట్ల పడిపూజ కార్యక్రమంలో అధిక సంఖ్యలో దీక్షపరులు పాల్గొని స్వామి నామస్మరణ చేశారు. పలు గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. దేవస్థానం వారు 600 మందికి అల్పాహారం ఏర్పాటు చేశారు.

## కోడిపందెం రాయుళ్లు, జూదరులు అరెస్ట్

**ములకలచెరువు, మేజర్ న్యూస్:** తంబళ్లపల్లి మండలంలోని ఎగువ సుగాలి తాండాకు సమీపంలో జూదంతో పాటు కోడిపందాలు ఆడుతున్నట్లు సమాచారం అందడంతో ములకలచెరువు సీఐ తమ్మిశెట్టి మధు తన సిబ్బందితో దాడి చేసి జూదంతోపాటు కోడి పందాలు ఆడుతున్న ఏడు మందిని దాడి చేసి అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుండి రూ 21,080 తో పాటు రెండు పందెం కోడి పుంజులు స్వాధీనం చేసుకొని వారిపై కేసు నమోదు చేసి కోర్టులో హాజరు పరచనున్నట్లు సిఐ విలేకరులకు తెలిపారు. తంబళ్లపల్లి మండలంలో ఎక్కడైనా జూదం మరియు కోడిపందాలు తోపాటు గంజాయి, నాటు సారా, కర్ణాటక మద్యం అమ్ముతున్నట్లు తమ దృష్టికి తెచ్చి అసాంఘిక కార్యక్రమాలకు అడ్డుకట్ట వేయడానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని తెలిపారు .

## మదనపల్లిలో పిచ్చికుక్క వీరంగం..

**- పలువురిని గాయపరచడంతో ఆస్పత్రికి తరలింపు...**





**మదనపల్లి క్రైమ్ మేజర్ న్యూస్ :** మదనపల్లిలో పిచ్చికుక్క వీరంగం సృష్టించింది. కనిపించిన వారి నల్ల గాయపరచింది. పట్టణంలోని సిటిఎం రోడ్డు, ఇండస్ట్రియల్ ఎస్టేట్లో సోమవారం రాత్రి చూడు చేసుకున్న ఘటనపై స్థానికులు బాధితుల కథనం ఇలా ఉంది. పిచ్చికుక్క ట్రాన్స్కో ఆఫీసు సమీపంలోని ఇండస్ట్రియల్ ఎస్టేట్ వద్ద వీరంగం సృష్టించి పలువురిపై దాడి చేసి గాయపరిచింది. గాయపడ్డ వారంతా వెంటనే మదనపల్లి జిల్లా ఆస్పత్రికి వెళ్లి చికిత్సలు చేయించుకున్నారు. కాగా పిచ్చి కుక్కను స్థానికులు బంధించి కొట్టి చంపేశారు. మున్సిపాలిటీలో కుక్కలు విచ్చలవిడిగా ఉన్న పట్టించుకోవడంలేదని బాధితులు ఆరోపించారు.

## శివునికి అభిషేక కార్యక్రమం...

**బద్వేల్ మేజర్ న్యూస్ :** బద్వేల్ పట్టణంలోని అమ్మవారిశాలలో కార్తీక మాసం పురస్కరించుకొని రెండవ సోమవారం సందర్భంగా శివునికి అభిషేక కార్యక్రమాలు నిర్వహించారు. కార్తీక మాసం పురస్కరించుకొని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి శాలలో ఆర్యవైశ్య వర్తక సంఘం అధ్యక్షుడు కే.వి సుబ్బారావు మరియు పలువురు కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో వాసవి మాత అమ్మవారికి వివిధ రకాల ప్రత్యేక పూజల నిర్వహించారు అనంతరం అమ్మవారికి వెండి కలశం చెంబులు సహకరించిన 160 మందికి ప్రత్యేక ఉపయ్య దాతల చేతలమీదుగా వివిధ రకాల దవ్యాలతో వైభవంగా పంచామృత అభిషేక కార్యక్రమాన్ని నిర్వహించారు అనంతరం అభిషేకంలో పాల్గొన్న పలువురు ఉభయ దాతలకు ప్రత్యేక తీర్థ ప్రసాదాలను అందించారు ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య వర్తక సంఘం కమిటీ సభ్యులు మహిళా మండలి సభ్యులు తదుపరులు పాల్గొన్నారు.



## అర్ధరాత్రి నడుచుకుంటూవెళ్తున్న మహిళలను ఇంటికిచేర్చిన పోలీసులు



**ప్రొద్దుటూరు ప్రతినిధి, మేజర్ న్యూస్:** ఆదివారం అర్ధరాత్రి సుమారు 12 గంటల సమయంలో ప్రొద్దుటూరు పట్టణం హనుమాన్ నగర్కు చెందిన తల్లి కూతుళ్ళు విజయవాడ నుండి ట్రైన్లో వచ్చి ప్రొద్దుటూరు రైల్వేస్టేషన్లోదిగి చౌటుపల్లి దగ్గర నడుచుకుంటూపోతుండగా రాత్రి పెట్రోలింగ్ చేస్తున్న 3వ పట్టణ పోలీసులు చూసి వారిని విచారించగా, ఆటోలు ఆ సమయంలో లేవని, ఇంట్లో వాళ్ళకి ఫోన్‌చేస్తే వాళ్ళు నిద్రపోయి ఫోన్‌ఎత్తలేదని తెలుపగా, పోలీసులు సదరు తల్లి కూతురు ఇద్దరినీ తమ పోలీస్ వాహనంలోనే ఎక్కించుకొని వారినీ వారి ఇంటి దగ్గర దిగబెట్టడం జరిగింది. 3వ పట్టణ ఇన్స్పెక్టర్ వెంకట రమణ వారికి దిశ ఆప్ డౌన్‌లోడ్ చేపించి దాని వాడటం ఉపయోగం ఎలాగ అని డెమో చూపించడం జరిగింది. మహిళలు ఎపుడైన,ఎక్కడైనా వెళ్ళేటపుడు కానీ వచ్చేటపుడు కానీ వాహనాలు చెడిపోయిన లేదా తమకు ఏదైనా ముప్పు జరిగే అవకాశం వుందని ఏ మాత్రం తలంచినా లేదా ఏదైనా ప్రమాదం జరిగినా లేదా బస్సులు ఆటోలు మొదలగు ఎలాంటి వాహనాలు రావని కానీ రావడానికి అవకాశం లేదని తెలిసినపుడు దిశా ఆప్ ఉపయోగించి దానిలో బటన్ ప్రెస్ చేసినట్లైతే వెంటనే పోలీసులు వారి దగ్గరకు చేరుకొని రక్షణగా నిలుస్తారని తెలియజేశారు. ఇందుకు ఆతల్లి కూతురు ఇద్దరు తమ ఇంటి వద్ద పోలీసు వాహనంలో దింపినందుకు సదరు మహిళలు సంతోషం వ్యక్తం చేస్తూ పోలీసులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే భూమి పూజ



**ప్రొద్దుటూరు మేజర్ న్యూస్:** స్థానిక పురపాలక సంఘం పరిధిలోని 17వ వార్డులో 35 లక్షల అంచనా వ్యయంతో సీసీ రోడ్లు మురుగునీటి కాలువలు నిర్మాణానికి సోమవారం ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపల్ పరిధిలో ఇప్పటికే దాదాపు 100 కోట్లతో సిసి రోడ్లు కాలువలు ఏర్పాటు చేస్తామని పట్టణ ప్రజలకు త్రాగునీటి సమస్య అధిగమించామని పట్టణంలో ఎక్కడ రోడ్డు కాలువలు లేకపోయినా స్థానిక కౌన్సిలర్ దృష్టికి కానీ చైర్ పర్సన్ మరియు తన దృష్టికి గాని తెచ్చినా తక్షణమే పరిశీలించి సమస్యకు పరిష్కారం చేస్తామన్నారు. ప్రొద్దుటూరు పురపాలక సంఘం చరిత్రలో ఇంత పెద్ద ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలు ప్రస్తుత పాలకమండలిలో జరగడం అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీమతి భీమునిపల్లి లక్ష్మీదేవి నాగరాజు, వార్డు కౌన్సిలర్ చింతకుంట సరితా రెడ్డి, 16వ వార్డు ఇంచార్జ్ శ్రీనివాసులు రెడ్డి, స్థానిక వైసిపి నాయకులు కార్యకర్తలు మరియు మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

## ప్రబలుతున్న విష జ్వరాలు-పట్టించుకోని అధికారులు

**-దోమల నివారణ చర్యలను చేపట్టాలని మున్సిపల్ కమిషనర్‌కు సిపిఐ వినతి**

**బద్వేల్ మేజర్ న్యూస్ :** అధికారుల నిర్లక్ష్యం కారణంగా బద్వేల్ పట్టణంలో పెరుగుతున్న విష జ్వరాలకు కారణం అవుతున్న దోమల నివారణకు మరియు స్వైర విహారం చేస్తున్న కుక్కలు పందులు ఊరికి దూరంగా తరలించడానికి తక్షణమే చర్యలు చేపట్టాలని సోమవారం ఉదయం భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో బద్వేల్ మున్సిపల్ కమిషనర్ గారికి వినతి పత్రం సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ బద్వేల్ నియోజకవర్గ సహాయ కార్యదర్శి చంద్రమోహన్ రాజు మరియు పట్టణ కార్యదర్శి పెద్దుల్ల పల్లి బాలు మాట్లాడుతూ బద్వేల్ పట్టణంలో 130 కోట్ల నిధులతో ఆర్భాటంగా కనీస ఆలోచన లేకుండా వేసిన సీసీ రోడ్ల వలన రోడ్లతోపాటు డ్రైనేజీ ఏర్పాటు చేయకపోవడంతో కొన్ని ప్రాంతాలు వర్షపు నీరు నిలువ చేరడంతో దోమలకు నిలయాలుగా మారి దుర్వాసన వెలువరిస్తూ సీజనల్ వ్యాధులకు మూలాలుగా మారుతున్నాయని, సామాన్య మధ్యతరగతి ప్రజలకు వైద్య పరీక్షలు పేరుతో వేలాది రూపాయలు భారం పడుతున్నదని వెంటనే మున్సిపల్ అధికారులు స్పందించి పట్టణంలోని పేదల కాలనీలలో నీరు నిల్వ ఉన్న ప్రాంతాలలో బ్లీచింగ్, ఫాగింగ్ మరియు దోమల నివారణకు కావలసిన తక్షణ చర్యలను చేపట్టాలని వారు కోరారు. అలాగే పట్టణంలో కుక్కలు మరియు పందుల బెడద ఎక్కువైనదని ఇటీవల ఆంజనేయ నగర్ తో సహా అనేక ప్రాంతాలలో చిన్నపిల్లలు కుక్కల దాడికి గాయాలపాలై హాస్పిటల్లో చేరుతున్నారని తక్షణమే మున్సిపల్ అధికారులు స్పందించి కుక్కలు మరియు పందులను ఊరికి దూరంగా తరలించి సామాన్య ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలని లేనిపక్షంలో భారత కమ్యూనిస్టు పార్టీ సీపీఐ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం ఎదుట ఆందోళన చేపడతామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు పడిగ వెంకటరమణ, ఏఐటియుసి ప్రాంతీయ కార్యదర్శి పివి రమణ పట్టణ సహాయ కార్యదర్శి నరసింహ కార్యవర్గ సభ్యులు పెంచలయ్య నాగేష్ నాయకులు మునిరత్నం,రమణ తదితరులు పాల్గొన్నారు.



## కార్తీక దీపోత్సవానికి అందించిన సేవలు మరువలేనివి

**వల్లూరు మేజర్ న్యూస్:** కార్తీక దీపోత్సవం సందర్భంగా కడప నుంచి పుష్పగిరి పుణ్యక్షేత్రానికి వెళ్లే భక్తుల కోసం ఉచిత రవాణా సౌకర్యం కల్పించిన కేఎస్ఆర్ఎం ఇంజనీరింగ్ కాలేజ్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ చంద్ర ఓబులరెడ్డి (నాని) కి ఆశారేఖ ఫౌండేషన్ చైర్పర్సన్ నాగవేణి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు, వందలాదిమంది భక్తులను కెఎస్ఆర్ఎమ్ ఇంజనీరింగ్ కళాశాల వారి సహకారంతో పుసుగేరి పుణ్యక్షేత్రానికి తరలించడం జరిగిందన్నారు, భక్తులు కూడా పెద్ద సంఖ్యలు రావడంతో కార్తీక దీపోత్సవం కార్యక్రమం విజయవంతమైందన్నారు, అలాగే ఈ కార్తీక దీపోత్సవాన్ని డ్రోన్ కెమెరా ద్వారా చిత్రీకరించేందుకు సహకరించిన ఐఎన్టిఏసి కన్వీనర్ మానస చిన్నపరెడ్డి సహకారం అందించారన్నారు, పద్మప్రియ వీడియోస్ అధినేత చంద్రారెడ్డి తన వంతు సహాయంగా మైక్ సెట్ ను అందించారన్నారు, పుష్పగిరి దేవస్థానం ప్రధాన అర్చకులు అఖిల్ దీక్షితులు, మీడియా ప్రతినిధులు పుష్పగిరి పుణ్యక్షేత్ర అభివృద్ధికి ముందుండి నడిపించారన్నారు, కార్తీక దీపోత్సవం బాగా జరిగేందుకు సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా నాగవేణి కృతజ్ఞతలు తెలిపారు.



# గంగమ్మ ఆలయంలో ఘనంగా కార్తీక పౌర్ణమి



**మదనపల్లె,మేజర్ న్యూస్ :** మదనపల్లి పట్టణంఅమ్మచెరువు మిట్ట,దోబి ఘాట్ నందు వెలసిన శ్రీబోయకొండ గంగమ్మ ఆలయంలో సోమవారం కార్తీకమాస పౌర్ణమిని పురస్కరించుకొని శ్రీరామ రజక కో–ఆపరేటివ్ సొసైటీ ఆధ్వర్యంలో ప్రత్యేక వేడుకలు జరిగాయి.ఇందులో భాగంగా అమ్మవారికి ప్రత్యేకంగా అలంకరించి,భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు.పెద్ద ఎత్తున భక్తులు అమ్మవారిని దర్శించుకొని వేడుకల్లో పాల్గొని కృపాకటాక్షానికి పాత్రులయ్యారు.ఆలయ కమిటీ చైర్మన్ కె.వెంకటరమణ పర్యవేక్షణలో ఆలయంలో వేడుకలు కొనసాగాయి.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ కార్తీక మాసంలో ప్రతి యేటా అనవాయితీగా అమ్మవారికి ప్రత్యేక పూజలు చేయడం,కార్తీక దీపాలు వెలిగించి,అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. అదేవిధంగా అమ్మవారు భక్తుల కోర్కెలు తీర్చే కల్పవల్లిగా ప్రసిద్ధిగాంచారన్నారు.ఆలయానికి వచ్చిన భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కె.వెంకటరమణ,విగ్రహదాతలు లక్ష్మీకాంతమ్మ,ఆదినారాయణ,శ్రీపతి, సునీతమ్మ,లక్ష్మీదేవి, వెంకటరమణ,రవి,పెయింటర్ బాబు,కే.రామకృష్ణ,ఆంజనేయులు,సరోజమ్మ,జనార్దన్ రెడ్డి, శివారెడ్డి,జి.నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

# భక్తులతో పోటెత్తిన శివాలయాలు



**జమ్మలమడుగు మేజర్ న్యూస్:** పవిత్ర కార్తీక పౌర్ణమి, రెండో సోమవారాన్ని పురస్కరించుకొని మండలంలోని శివాలయాలు భక్తులతో పోటెత్తాయి. శివాలయాల వద్ద మహిళలు, భక్తులు, అభిషేకాలు, పూజలు, దీపారాధనలు చేశారు. మండల పరిధిలోని కన్నతీర్థంలో శ్రీ బాలా త్రిపుర సుందరి దేవి, సుందరేశ్వర స్వామి ఆలయాల్లో ఉదయాన్నే ఏకాదశ రుద్రాభిషేకాలు, క్షీరాభిషేకాలు, తదితర పూజలు నిర్వహించారు. స్వామివారిని దర్శించుకోవడానికి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. ఆలయ ప్రాంగణంలో మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని కార్తిక దీపోత్సవంతో పాటు పరమశివునికి ప్రతి శబ్దలతో అభిషేకాలు చేసి మొక్కలను తీర్చుకున్నారు. ఆలయ కమిటీ నిర్వాహకులు భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

# గండిక్షేత్రంలో మహా పూర్ణాహుతితో ముగిసిన వేడుకలు..

### - ఈఓ అలవలపాటి ముకుందరెడ్డి



**చక్రాయపేట మేజర్ న్యూస్:** గండి వీరాంజనేయ స్వామి దేవస్థానంలో కార్తీకమాస పవిత్రోత్సా వాలు ఘనంగా నిర్వహించినట్లు ఈఓ అలవలపాటి ముకుందరెడ్డి పేర్కొన్నారు. సోమవారం ఉత్సవ చివరి రోజు సందర్భంగా మహా పుర్ణాహుతీతో వేడుకలు ముగిసాయన్నారు. నాలుగు రోజుల పాటు జరిగిన ఉత్సవాల్లో త్రికాలరాధన, పంచసుక్త హెూమం, మన్యుసుక్త హెూమం, సుదర్శన హెూమం, పవిత్ర విసర్జన, సోమకుంభ ఉద్వాసన, మహాపుర్ణాహుతి, సోమకుంభ ప్రోక్షణ, గోష్ఠి, తీర్థ ప్రసాద వినియోగం తదితర కార్యక్రమాలను యాగ్నీకస్వామి రామానుజా చార్యులు శిష్య బృందం చేత నిర్వహించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అర్చకులు కేసరిస్వామి, రాజాస్వామి, వేదపారాయణదార్ రామ్మోహన్ శర్మ, ఛైర్మన్ రాఘవయ్య తదితరులు పాల్గొన్నారు.

# శ్రీనిత్యపూజయ్య స్వామి హుండీ లెక్కింపు



**సిద్దవటం మేజర్ న్యూస్:** శ్రీ నిత్యపూజయ్య స్వామి హుండీ అదాయాన్ని సోమవారం లెక్కించినట్లు చైర్మన్ పాటూరి కొండారెడ్డి, ఆలయ కార్య నిర్వహణాధికారి మోహన్ రెడ్డిలు తెలిపారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ మండలంలోని వంతాటిపల్లి గ్రామ పరిధిలో వెలసిన నిత్యపూజయ్య దేవస్థానానికి సంబంధించి హుండీలను లెక్కించగా 95 వేల 537 రూపాయలు ఆలయానికి విరాళాల రూపంలో ఆదాయం వచ్చిందన్నారు. ఈ ఆదాయం ఈ నెల 20 నుంచి 27 వరకు భక్తులు హుండీలో వేసిన కానుకలు అన్నారు. కార్తీక సోమవారం సందర్బంగా భక్తులు స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. మహిళలు కార్తీక దీపాలను వెలిగించగా, నోములు ఉన్న వారు నోములు నోచారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ ధర్మదాయశాఖ హుండీ పర్యవేక్షణ



అధికారిగా శ్రీ గంగమ్మ దేవత దేవస్థానం ఆలయ కార్య నిర్వ హణాధి కారి సురేష్ కుమార్ రెడ్డి, చైర్మన్ పాటూరి కొండారెడ్డి, ఆలయ కార్య నిర్వ హణాధికారి మోహన్ రెడ్డి, సిబ్బంది చంద్ర, అర్చకులు, వంతాటి పల్లి గ్రామ ప్రజలు, భక్తులు పాల్గొన్నారు.







# పూర్ణాహుతితో ఘనంగా ముగిసిన పవిత్రోత్సవాలు

**చక్రాయపేట మేజర్న్యూస్:** చక్రాయ పేట మండలం శ్రీ వీరాంజనేయ స్వామివారి దేవస్థానం, గండి క్షేత్రములో కార్తీక మాసంలో జరిగే పవిత్రోత్సవాలలో చివరిరోజు మహా పూర్ణాహుతితో వేడుకలు ఘనంగా ముగిశాయి. ప్రాతః కాలమున త్రికాలఆరాధన, పంచసూక్త హెూమం, మన్యుసూక్త హెూమం, ఆంజనేయ స్వామి మూలమంత్ర హెూమం, సుదర్శన హెూమం, పవిత్ర విసర్జన, సోమకుంభ ఉద్వాసన, మహా పూర్ణాహుతి, సోమకుంభ ప్రోక్షన,గోష్ఠి, తీర్థ ప్రసాద వినియోగం జరిగినది. యాగ్నీక స్వామి రామానుజాచార్యులు శిష్య బృందంచే ఈ కార్యక్రమాలను నాలుగు రోజులపాటు నిర్వహించడం విశేషం. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన, ఉప ప్రధాన అర్చకులు కేసరి స్వామి, రాజా స్వామి, వేద పారాయణదార్ రామమోహనశర్మ , ఛైర్మెన్ పినుపోలు రాఘవేంద్ర ప్రసాద్ పాల్గొన్నారని ఆలయ అసిస్టెంట్ కమిషనర్ అలవలపాటి ముకుంద రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది భక్తులు తదితరులు పాల్గొన్నారు

# శివా... శరణు... పాహిమాం...

**ప్రొద్దుటూరు ప్రతినిధి, మేజర్ న్యూస్:** కార్తీక మాస రెండవ సోమవారం సందర్భంగా ప్రొద్దుటూరు శైవాలయాలలో విశేష కార్యక్రమాలు నిర్వహించారు. నిర్వహించారు. పట్టణ నడిబొడ్డున అగస్త్యే మహామునిచే ప్రతిష్ఠితమైన అగస్త్యేశ్వరాలయంలో మూలవిరాట్టులైన అగస్త్యేశ్వరునికి, రాజరాజేశ్వరీ దేవికి సోమవారం కార్తీక రెండవ సోమవారం సందర్భంగా విశేషంగా పుష్పాలంకరణ, పూజలు, మహాన్యాస ఏకాదశ రుద్రాభిషేకం, అలంకరణ, అర్చన హారతులు నిర్వహించి, సాయంత్రం జ్వాలా తోరణం నిర్వహించారు. అలాగే పెన్నానది తీరాన సాక్షాత్తు శ్రీరామచంద్రునిచే ప్రతిష్ఠితమైన శ్రీ రాజరాజేశ్వరి సమేత శ్రీముక్తి రామలింగేశ్వర స్వామి దేవస్థానము మరియు శ్రీ కాశి అన్నపూర్ణాదేవి సమేత శ్రీ హనుమత్ లింగేశ్వర స్వామి దేవస్థానం నందు సోమవారం కార్తీక రెండవ సోమవారం ఉదయము మూల విరాట్ కు విశేషంగా అభిషేకాలు మరియు హెూమాలు, మధ్యాహ్నం బ్రాహ్మణ సమారాధన మరియు దేవస్థానంలో సాయంత్రము మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని దీపాలు వెలిగించి కుంకుమార్చన పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్ పల్లెటి శంకర్ రెడ్డి, కార్యనిర్వహణా అధికారి బివి నర్సయ్య, ధర్మకర్తల మండల సభ్యులు మరియు రామేశ్వరం గ్రామ పెద్దలు మరియు పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొన్నారు.అలాగే వైఎంఆర్ కాలనీలోని సత్యనారాయణ స్వామి దేవాలయ సముదాయంలోని శ్రీ



పంచాయతన కాశీ విశ్వేశ్వర స్వామి వారికి కార్తీక రెండవ సోమవారం విశేషంగా పుష్పాలంకరణ, పూజలు, మహాన్యాస ఏకాదశ రుద్రాభిషేకం, అలంకరణ, అర్చన హారతులు నిర్వహించి, సాయంత్రం జ్వాలా తోరణం నిర్వహించారు.

# మెగా డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయాలని ఎమ్మెల్యే, ఆర్డీవోకు వినతి

### -డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని

**బద్వేల్ మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో నిరుద్యోగులు ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న మెగా డీఎస్సీ నోటిఫికేషన్ తక్షణమే విడుదల చేయాలని లేకపోతే భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా నిరుద్యోగ యువత యువకులను కలుపుకొని ఆందోళన చేపడుతామని డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని తెలిపారు డివైఎఫ్ఐ బద్వేల్ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే డాక్టర్ సుధా మరియు బద్వేల్ రెవిన్యూ డివిజన్ అధికారి వెంకటరమణ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి డివైఎఫ్ఐ కడప జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని మాట్లాడుతూ.... రాష్ట్రంలో ఆరు లక్షలు పైగా నిరుద్యోగులు బిఈడి టిటిసి పూర్తి చేసి కోచింగ్ సెంటర్లో సంవత్సరాలుగా కాలం వెలగక్కుతున్నారని ఎప్పుడు రాష్ట్ర ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేస్తుందని ఎదురుచూస్తున్నారని వారికి రాష్ట్ర ప్రభుత్వం నిరాశ మిగిల్చిందని కనీసం ఇప్పుడైనా ఉపాధ్యాయ పోస్టులు ఖాళీలను భర్తీ చేసేందుకు చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు రాష్ట్రంలో 25వేల ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్నాయని వాటిని వెంటనే రాష్ట్ర ప్రభుత్వం భర్తీ చేయాలని కోరారు అధికారంలోకి వచ్చిన ఐదేళ్లలో ఒక్క డీఎస్సీ నోటిఫికేషన్ ఇవ్వని ఏకైక ప్రభుత్వం వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం మాత్రమే అని ఎద్దేవా చేశారు ఖాళీల తో





సంబంధం లేకుండా విద్యాశాఖ మంత్రి మాత్రం నోటికి వచ్చినట్లు మాట్లాడుతున్నారని వారు విమర్శించారు పార్లమెంటులో చెప్పిన లెక్కల ప్రకారం ఆంధ్రప్రదేశ్లో 40000 వేల ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్నాయని ఇప్పటికే రాష్ట్రంలో 8 వేలకు పైగ ఏ కో ఉపాధ్యాయ పాఠశాలలు ఉన్నాయని తెలిపారు1.88 లక్షల ఉపాధ్యాయులు ఉండాల్సిన చోట ఇప్పుడు కేవలం 1.69 మంది ఉపాధ్యాయులు మాత్రమే పని చేస్తున్నారని తెలిపారు జనవరిలో వేలాదిమంది ఉపాధ్యాయులు రిటైర్మెంట్ అవుతున్నారని తెలిపారు రేషన లైజేషన్ పేరుతో 10000 ఉపాధ్యాయ పోస్టులను రద్దుచేసిందని తెలిపారు తెలుగు మీడియం తీసివేసి మరో 15000 ఉపాధ్యాయ పోస్టులను రద్దు చేసిందని తెలిపారు నూతన విద్యా విధానం 20 20 పేరుతో 5000 వేల పాఠశాలలు మూసివేసిందని ఈ ప్రభుత్వానికి నిరుద్యోగ యువతీ యువకుల పట్ల ఏమాత్రం చిత్తశుద్ధి ఉంటే వెంటనే మెగా డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేసి ప్రక్రియను పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే డీఎస్సీ నోటిఫికేషన్ పై ప్రకటన విడుదల చేయకపోతే నిరుద్యోగ యువతీ యువకులతో కలసి ఆందోళన చేపడుతామని వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ సమావేశంలో డివైఎఫ్ఐ బద్వేల్ పట్టణ అధ్యక్షుడు ఎస్కే మస్తాన్ షరీఫ్, పట్టణ ట్రెజరర్ పీ సురేంద్ర, పట్టణ నాయకులు ఓబుల్ రెడ్డి, ఇమ్మానేలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఏరిస్ ఆగ్రో లిమిటెడ్ 54వ వార్షికోత్సవం

– ముఖ్యఅతిథిగా హాజరైన తట్టి శ్రీనివాసులు రెడ్డి



**మదనపల్లె,మేజర్ న్యూస్ :** ఏరిస్ ఆగ్రో లిమిటెడ్ 54వ వార్షికోత్సవం వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మార్కెట్ కమిటీ డైరెక్టర్ తట్టి శ్రీనివాసులు రెడ్డి హాజంయ్యారు. ఏరిస్ ఆగ్రో లిమిటెడ్,ముంబయి వారు గత 54 సంవత్సరాలుగా అమెరికాలోని ఫ్లోరిడా యూనివార్సిటీ వారి సహకారంతో చిలేటెడ్ టెక్నాలజీతో భరతదేశానికి చెందిన ఆగ్రోమిన్ మరియు చిలమిన్ మొదలగు ప్లాంట్ న్యూట్రింట్స్ తయారు చేస్తున్నారు. ఏరిస్ వారు ప్లాంటోమైసిన్ తోపాటు 82 రకాల సూక్ష్మ పోషక పదార్ధముల ఉత్పత్తులను భరతదేశ రైతాంగానికి అందిస్తూ భూమిని సారవంతంతో అత్యధిక దిగుబడులు పొంది, అత్యధిక లాభాలు పొందుటకు కృషి చేయుచు భారతదేశ ఆర్ధికభివృద్ధికి దోహదపడుతున్నారు. ఏరిస్ ఆగ్రో లిమిటెడ్ ముంబయి సంస్థను స్థాపించి 54 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా సంస్థ భారతదేశం అంతటా సుమారు 25 లక్షల మంది ప్రజలకు మరియు పేదలకు అన్నదానం చేయడం జరిగిందన్నారు. ఇందులో భాగంగా మదనపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ నందు సోమవారం అన్నదానం పంపిణి జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మదనపల్లె మార్కెట్ యార్డు కమిటీ డైరెక్టర్ శ్రీనివాసుల రెడ్డి,జయప్రదీప్ సుబ్రామనియన్ (ఏరీస్ ఎక్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్),ఎన్.వి.రత్తయ్య(బాలగ్రూప్అధినేత), ఎన్. వేణు మాధవ్ (రీజినల్ మేనేజర్), శంకర్ హాజరు కాగా ఏరీస్ సిబ్బంది వెంకటేశ్వర రావు, సుందర రాజు,సర్వేశ్వరరావు,ప్రభాకర్ పాల్గొన్నారు.

## వీరశివ, సాయినాథ శర్మలకు ఘన స్వాగతం

గంగవరం గ్రామం శివాలయంలో ప్రత్యేక పూజలు



**కమలాపురం మేజర్ న్యూస్ :** కమలాపురం మాజీ ఎమ్మెల్యే వీరశివారెడ్డి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మాజీ కార్యదర్శి, పుణ్యభూమి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కాశీభట్ల సాయినాథ శర్మ, ప్రొద్దుటూరు నియోజకవర్గం టిడిపి ఇన్చార్జి జీవి ప్రవీణ్ కుమార్ రెడ్డిలకు గంగవరం ప్రజలు ఘనంగా స్వాగతం పలికారు. కార్తీకపౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకొని కమలాపురం మండలంలోని గంగవరం గ్రామంలో ఉన్న పురాతనమైన శివాలయాన్ని సందర్శించారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేద పండితులు వీరిని ఘనంగా సన్మానించారు. శివపార్వతుల కళ్యాణం వీక్షించేందుకు అధిక సంఖ్యలో భక్తులు హాజరయ్యారు. మాజీ ఎమ్మెల్యే, సాయినాథ్ శర్మ కలయికతో పలువురురాజకీయఅంశాలపైచర్చించు కున్నారు..

## కన్నుల పండుగలా శివపార్వతుల కళ్యాణం



**సిద్దవటం మేజర్న్యూస్ :** మండలంలోని కనుమలోపల్లె గ్రామ సమీపాన వెలసిన శ్రీ ఉమాదేవి సహిత నీలకంఠేశ్వర స్వామి, అష్టోత్తర(108) మహాలింగేశ్వర స్వామి ఆలయం ఆవరణంలో రెండవ కార్తీక సోమవారం, కార్తీక పౌర్ణమిని పురష్కరించుకొని శివ పార్వతుల ఉత్సవ మూర్తులకు వైభవంగా కళ్యాణ మహోత్సవాన్ని కన్నుల పండుగలా నిర్వహించారు. ఈ సందర్భంగా శివ పార్వతుల ఉత్సవ మూర్తులను అలంకరించి వేధికపైకి చేర్చారు. స్వామివారికి కళ్యాణ మహో త్సవంలో భాగంగా గుణవతి పూజ, పుణ్యహవాచనం, కంకణాధారణ, జీలకర బెల్లం, మాంగళ్య ధారణ, తలంబ్రాలు వంటి పూజా కార్యక్రమాలను నిర్వహించిన వేద వడితులు వేదమంత్రాలతో మంగళ వాయిద్యాల మద్యస్వామివారికళ్యాణంవైభవోపేతంగా జరిగింది. రాత్రి ఉత్సవ మూర్తులను పల్లకిలో ఉంచి గ్రామంలోఊరేగింపుకార్యక్రమం చేపట్టారు. అంతేగాకుండా కొందరు మహిళా భక్తులు ఆలయం ఆవరణంలో కార్తీకదీపాలను వెలిగించారు. వచ్చిన భక్తుకు ఆలయ నిర్వాహకులు సోమా బాబు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.



## కార్తీకం..పవిత్ర ఆధ్యాత్మిక మాసం

కార్తీక శోభతో నియోజక వర్గం అలరాలాలి – ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి



రామాపురం మేజర్న్యూస్ : కార్తీకం పవిత్ర ఆధ్యాత్మిక మాసమని వైఎస్ఆర్ సిపి రాయచోటి అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు, ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి అన్నారు. రెండవ కార్తీక సోమవారం సందర్భంగా మండలం లోని హసనాపురం శివాలయంలో శ్రీకాంత్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ పూజారులు తీర్థ ప్రసాదాలు అందించి ఆశీర్వదించి సత్కరించారు . ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ పౌర్ణమి నాటి చంద్రుడు కృత్తిక నక్షత్రం సమీపంలో ఉడటం వల్ల ఈ మాసానికి కార్తీక మాసంగా పేరు వచ్చిందన్నారు. జడత్వం నుంచి జాగృతి దిశగా మనిషిని చైతన్యవంతం చేసే పర్వదినంగాను, ఆరోగ్య పరమైన మాసంగాను పేరొందిందన్నారు. త్రికరణశుద్ధిగా కార్తిక సోమవార వ్రతాన్ని ఆచరించినవారు కైలాసాన్ని చేరుకుంటారని కార్తిక పురాణం చెబుతోందన్నారు. పరమశివుని కరుణా కటాక్షాలుతో వర్షాలు సంవృద్ధిగా కురవాలని రైతులు, ప్రజలందరూ సుభిక్షంగా, సతోషంగా ఉండాలని ఆయన ప్రార్థించారు. కార్తీక శోభతో నియోజక వర్గం అలరాలాలని శ్రీకాంత్ రెడ్డి ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పప్పిరెడ్డి మహేశ్వర రెడ్డి,చలమా రెడ్డి డా కిషోర్ కుమార్ రెడ్డి, నాగేంద్ర రెడ్డి,పప్పిరెడ్డి హరినాధ రెడ్డి, మాజీ ఎంపిటిసి హరినాధ రెడ్డి,జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యుడు సగినాల శివశంకర్, అజీమ్ బాష,శివయ్య, సాంబయ్య, కార్పెంటర్ బాష తదితరులు పాల్గొన్నారు.

## సెయింట్ ఆంటోనీ పాఠశాలలో ఎఫ్సిఎన్ ఆధ్వర్యంలో స్పాన్సర్ స్టూడెంట్స్‌కి దుస్తులు పంపిణీ




**కలసపాడు మేజర్న్యూస్ :** కలసపాడు మండలంలోని స్థానిక సెయింట్ ఇంగ్లీష్ మీడియం ఉన్నతపాఠశాలలోస్పాన్సర్ప్రోగ్రాం ఉన్న సుమారు 216 మంది విద్యార్థులకు క్రిస్మస్ నూతన సంవత్సర సందర్భంగా, ఎఫ్సీఎన్ వ్యవస్థాపకులైన డాక్టర్ గీత మరియు తామస్ రెడ్డ సహాయ సహకారాలతో, ఎఫ్ సి ఎన్ ఫౌండేషన్ ప్రతినిధులైన చిత్త రాజశేఖర్రెడ్డి చిత్త ప్రభావతి ఆధ్వర్యంలో, దుస్తుల పంపిణీ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ చిత్త ప్రభావతి మాట్లాడుతూ,మనమండలంలో చదువుతున్న నిరుపేదలైన విద్యార్థిని విద్యార్థులకు, ప్రతి సంవత్సరం చదువుకునేందుకు 14,000 రూపాయలు ఆర్థిక సహాయం అందిస్తు న్నట్లు ఆమె తెలిపారు. ఉదారంగ పంపిస్తున్న వారి దాతృత్వ సేవను గుర్తించివారికోసంభగవంతునినిరంతరం ప్రార్థించాల్సిన బాధ్యత మన పైన ఉందని అన్నారు. అనంతరం కరస్పాండెంట్ చిత్త రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ , అనాథలకు ఎప్పుడైనా, నిరంతరం చదువు చెప్పేందుకు మేము ఎప్పుడూ అందుబాటులో ఉంటామని అన్నారు. రానున్న క్రిస్మస్ నూతనసంవత్సరవేడుకలను అందరూ ఆనందంగా సంతోషంగా గడుపుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్పాన్సర్ విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# పేద విద్యార్థులకు పీజీ విద్యను దూరం చేసిన ప్రభుత్వం

జీఓ 77 వెంటనే ఉపసంహరించుకోవాలి- డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి



**వేంపల్లె మేజర్ న్యూస్:** పేద విద్యార్థులకు పీజీ విద్యను దూరం చేసిందని రాష్ట్ర ప్రభుత్వంపై తులసిరెడ్డి మండిపడ్డారు. సోమవారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ పేద విద్యార్థుల పట్ల శకుని, కంస మామాల తయారయ్యారని శోసించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, కాపు, దివ్యాంగులైన పేద విద్యార్థుల కోసం 2008 ఏడాదిలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నత విద్య అందించేందుకు ఫీజురీయింబర్స్మెంట్,స్కాలర్షిప్పథకాలుప్రవేశపెట్టిందన్నారు. జగన్ ప్రభుత్వం వీటిని పేర్లు మార్చి జగనన్న విద్యాదీవెన, వసతి దీవెనగా పెట్టిందని అన్నారు. ఈ పథకాలు పీజీ విద్యార్థులకు వర్తించవని అందుకు జీఓ 77 ను జారీ చేసిందన్నారు. దీంతో పేద విద్యార్థులు ఫీజులు చెల్లించలేక పీజీ విద్యకు దూరమయ్యారని పేర్కొన్నారు. అలాగే అందుకు సంబంధించిన రూ. 550 కోట్ల బిల్లులు పెండింగ్ లో ఉన్నట్లు వివరించారు. జీఓ 77 వెంటనే ఉపసంహరించుకొనివిద్యా, వసతి దీవెన పథకాలు పీజీ విద్యకు అమల్లోకి రావాలని, పెండింగ్ బిల్లులు విడుదల చేయాలని తులసిరెడ్డి డిమాండ్ చేశారు.

## వైభవంగా త్రేతేశ్వర స్వామి కళ్యాణం

ముత్యాలు తలంబ్రాలు పట్టు వస్త్రాలను సమర్పించిన ఎమ్మెల్యే మేడా



**రాజంపేట ప్రతినిధి మేజర్న్యూస్ :** పవిత్ర పుణ్యక్షేత్రమైన హత్యరాల కామాక్షి త్రేతేశ్వర తస్వామి వారి కళ్యాణం ఈరోజు వైభవంగా జరిగింది. స్వామి వారి కళ్యాణ మహోత్సవానికి రాజంపేట ఎమ్మెల్యే మేడా వెంకట మల్లికార్జున రెడ్డి పట్టువస్త్రాలు ముత్యాల తలంబ్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్వెలగచర్ల వెంకటసుబ్బారెడ్డి, ఎమ్మెల్యేకి పూర్ణకుంభ స్వాగతం పలికారు. ఆలయ ప్రధాన అర్చకులు పద్మనాభస్వామి వేద పండితులు శశి స్వాములు స్వామివారి కళ్యాణాన్ని సంప్రదాయబద్ధంగా నిర్వహించి భక్తులకు ముత్యాల తలంబ్రాలనుఅందజేశారుఈకళ్యాణమహోత్సవానికి రాజంపేట చుట్టుపక్కల ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు హాజరై స్వామివారి కళ్యాణాన్ని భక్తిశ్రద్ధలతో తిలకించి పరవశించారు. అంతకుముందుగా కార్తిక పౌర్ణమి సందర్భంగాకామాక్షిత్రేతేశ్వరస్వామివార్లకుప్రత్యేకఅభిషేకాలు నిర్వహించారుఈకార్యక్రమంలోరాజంపేట మండల వైయస్సార్సీపి మండల అధ్యక్షులు సర్పంచులుఎంపీటీసీలుప్రజాప్రతినిధులుకార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వైకాపా నుండి తెదేపాలో పుట్టా సమక్షంలో చేరిక

**మైదుకూరు మేజర్న్యూస్ :** ఖాజీపేట మండలం పుల్లూరు పంచాయతీ పాత పుల్లూరు కాలనీ కి చెందిన కమ్మ నరసింహ,విజయ్,మీసాల రమేష్, రవి, నాగేంద్ర తదితరులు మైదుకూరు టిడిపి ఇన్ ఛార్జ్ పుట్టా సుధాకర్ యాదవ్ గారి సమక్షంలో వైకాపా నుండి టిడిపి లో చేరడం జరిగినది. ఈ సందర్భంగా పుట్టా సుధాకర్ యాదవ్ మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వంపై విసుగు చెంది టిడిపిలో చేరయడం జరిగినది. టిడిపిలో చేరిన వారందరికీ తెలుగుదేశం పార్టీ నేను ఎప్పుడు అండగా ఉంటానని ఈ సందర్భంగా తెలియజేశారు.



# భవిష్యత్తుకు గ్యారంటీ గురించి ప్రజలకు వివరించాలి

### జమ్మలమడుగు టిడిపి ఇన్చార్జి భూపేష్ రెడ్డి



**కొండాపురం మేజర్ న్యూస్ :** కొండాపురం మండలం తాళ్ళప్రొద్దుటూరు గ్రామంలో కొండాపురం మండల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో క్లస్టర్, యూనిట్,బూత్ ఇంచార్జులు,ఐటీడీపీ సభ్యులు, నాయకులు,కార్యకర్తలతో జమ్మలమడుగు తెలుగు దేశం పార్టీ ఇంచార్జి భూపేష్ రెడ్డి అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడునారా చంద్రబాబు నాయుడు భవిషత్తుకు గ్యారంటీ లో భాగంగా మిని మేనిఫెస్టో ప్రకటించారు.ఈ మినీ మేనిఫెస్టో లో మహిళలకు, రైతులకు, నిరుద్యోగులకు లబ్ది చేకూర్చే విధంగా ఆరు పథకాలను ప్రకటించారు. ప్రకటించిన పథకాలను తెలుగు దేశం నాయకులు, జనసేన పార్టీ నాయకులు ప్రతి ఇంటికి తిరుగుతూ ప్రజలకు వివరించి తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే ఒక కుటుంబానికి ఎంత మేలు జరుగుతుందో ఒక హామీ పత్రం(బాండ్) వ్రాసివ్వాలని సూచించారు.బాండ్ పత్రం ఇవ్వడం వలన ప్రజలకు పార్టీ యొక్క చిత్తశుద్ధి అర్థమవుతుందన్నారు.రానున్న రోజుల్లో సార్వత్రిక ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని ప్రతి నాయకుడు, కార్యకర్త నిరంతరం సైనికుడిలా పనిచేసి బాబుని ముఖ్యమంత్రిగా చేసుకొని రాష్ట్రాన్ని, నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపేందుకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు నాగేశ్వర రెడ్డి, నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు ఇందిరమ్మ, క్లస్టర్ ఇంచార్జ్ బాబు, మండల మహిళా అధ్యక్షురాలు చామల పద్మజ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, దేవగుడి కుటుంబ అభిమానులు పాల్గొన్నారు.

# పేదల ఇంటి స్థలంపై కన్నేసిన భూకబ్జాదారులు

### – బీసీహెచ్ పీఎస్ పోరాట సమితి ఆధ్వర్యంలో తహసీల్దారుకు ఫిర్యాదు



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** మదనపల్లె నియోజకవర్గంలో పేదలపై కొంతమంది చేస్తున్న అరాచకాలను ప్రజలు గమనిస్తున్నారని బిసి హక్కుల పోరాట సమితి వ్యవస్థాపకులు బోడెం రాజశేఖర్ యాదవ్అన్నారు.మదనపల్లె మండలం కోళ్ళబైలు-2 పంచాయతీలో నిరుపేద కూలీ వి.రమణమ్మకు ప్రభుత్వం మంజూరు చేసిన పొజిషన్ సర్టిఫికేట్ స్థలంలో ఇంటిని కొంతమంది దౌర్జన్యంగా ఇంటి నిర్మాణం చేపట్టి బాధితురాలిపై దాడికి దిగినా పోలీసులు,రెవెన్యూ అధికారులు అండగా నిలవకపోవడం దారుణమన్నారు. సోమవారం బిసి హక్కుల పోరాట సమితి వ్యవస్థాపకులు బోడెం రాజ శేఖర్,రామలింగ, రామకృష్ణ, రెడ్డెప్ప స్పందన కార్యక్రమంలో బాధిత కుటుంబ సభ్యులతో కలిసి తహసీల్దారు మహబూబ్ చాంద్ కు పిర్యాదు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వి.రమణమ్మకు 2021 సంవత్సరం మార్చి నెలలో పొజిషన్ సర్టిఫికేట్ ఇవ్వడం జరిగిందని తెలిపారు.స్థలంపై కన్ను వేసిన భూకబ్జాదారులు రమణమ్మ ఇల్లు కట్టుకోవడానికి సిద్ధమైన ప్రతిసారి దాడులకు దిగుతూ బెదిరింపులు చేయడం జరుగుతుందని తెలిపారు.పలుమార్లు పోలీసులకు,రెవెన్యూ అధికారులకు పిర్యాదు చేయడం జరిగిందని, అయినా న్యాయం జరగలేదని వాపోయారు. మదనపల్లె పట్టణంలో దౌర్జన్యంగా భూములు ఆక్రమించడం పెరిగిపోయిందని,పేదలకు ఇచ్చిన ఇండ్ల స్థలాలను ఆక్రమించిదాడులుచేయడంనిత్యకృత్యంగా మారిందనిఆవేదనవ్యక్తంచేశారు. ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు పేదలకు అండగా నిలవాలని కోరారు.

# కన్నుల పండువగా సుబ్రహ్మణ్యస్వామి కళ్యాణ మహోత్సవం



**వాల్మీకిపురం మేజర్‌న్యూస్ :** వాల్మీకిపురం పడమర పొలిమేర ధర్మపథం శ్రీ కార్యసిద్ధి అభయాంజనేయస్వామి సమూహ దేవాలయంలో కృత్తికా నక్షత్రం సందర్భంగా సోమవారం కన్నుల పండువగా శ్రీ వల్లి దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్య స్వామి కళ్యాణోత్సవం జరిగింది. ఆలయంలోని కళ్యాణమండపంలో షిరిడి సాయి సాలిగ్రామ తిరునారాయణ ధార్మిక సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో వేద పండితులు సాలిగ్రామ శ్రీనివాసాచార్యులు, రాజస్వామి, అభిరాం స్వామి శాస్త్రోక్తంగా ప్రత్యేక పూజలు, ఉత్సవ మూర్తుల అలంకరణ చేశారు. వల్లి దేవసేన సుబ్రహ్మణ్యస్వామిలను పూలు, ఆభరణాలతోఅలంకరించికళ్యాణ వేదికపై ముస్తాబుచేసి కంకణ ధారణ, యజ్ఞోపవితం, భాసింగ ధారణ, బెల్లం జీలకర్ర సమర్పణ, మాంగల్య సూత్రాలకు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. హోమాధి కార్యక్రమాన్ని నిర్వహించి శాస్త్రోక్తంగా మంత్రోచ్చరణలతో మంగళ వాయిద్యాలు నడుమ వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్య స్వామి వారి కళ్యాణం నిర్వహించారు. సుబ్రహ్మణ్యస్వామి కళ్యాణానికి సంబంధించిన విషయాలు, ఆధ్యాత్మిక పెంపొందించుకునే అంశాలను శ్రీనివాసాచార్యులు వివరించారు. అలాగే పేద ప్రాంతాల నుంచివచ్చినభక్తులు కేదారేశ్వర స్వామి నోములను నోచు కున్నారు. కేదార నోముల ప్రాశస్తిని స్వామి వివరించారు. ఆలయంలోని సుబ్రహ్మణ్యస్వామి, కార్యసిద్ధి అభయాంజనేయ స్వామి, సిద్ధి గణపతి, ధ్యాన షిరిడి సాయి బాబా, శనేశ్వర స్వామి, లింగోద్భవమహాశివుడులనుఅధిక సంఖ్యలో భక్తులు దర్శించుకుని మొక్కులు చెల్లించారు. భక్తులు లింగోద్భవ మహాశివుడుకు పూజలు చేసి కార్తీక దీపాలు వెలిగించి, ప్రణవ ధ్వజస్తంభ ప్రదక్షిణలు చేశారు. భక్తులకు తీర్థ అన్న ప్రసాదాలు పంపిణీ చేశారు.కార్యక్రమంలోట్రస్ట్ ప్రతినిధులు మురళీ మోహన్,పద్మ,వసంతమ్మ,కోమల,శశికళ, మీనాక్షి, రాధమ్మ,నిరంజన్,వంశి, తదితరులు పాల్గొన్నారు.

# ఆంధ్ర రాష్ట్రంలో ముస్లిం ఆడపిల్లలకు రక్షణ ఎక్కడ?

### – సయ్యద్ మెహతాజ్ బేగం



**రైల్వే కోడూరు మేజర్‌న్యూస్:** తెలుగుదేశం పార్టీ రాజంపేట పార్లమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శి సయ్యద్ మెహతాజ్ బేగం రైల్వే కోడూరులో మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ముస్లిం ఆడపిల్లలకు రక్షణ కరువైందని ఆమె తీవ్రంగా ధ్వజమెత్తారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి ముస్లిం మహిళల ఓట్లు మాత్రం కావాలి కానీ ముస్లిం మహిళల అభ్యున్నతి అవసరం లేదు అని ఆమె అన్నారు. మైనారిటీల పక్షపాతి అని చెప్పుకునే వైసిపి ప్రభుత్వం జగన్మోహన్ రెడ్డి, ముస్లిం ఆడపిల్లల మానప్రాణాలకు రక్షణ కల్పించడంలో పూర్తిగా విఫలమయ్యారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 90 లక్షల పైచిందికి ముస్లిం ఓటర్లు ఉన్నారని, నాలుగు జిల్లాలు 32 నియోజకవర్గాల్లో ముస్లింలు మెజారిటీగా ఉన్నారని అటువంటి సామాజిక వర్గానికి చెందిన ముస్లిం ఆడపిల్లలకు అన్యాయం జరుగుతుంటే ఇప్పటివరకుముఖ్యమంత్రి హోదాలో ఉన్న జగన్మోహన్ రెడ్డి అదే విధంగా రాష్ట్ర హోంమంత్రి గాని , ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మహిళా కమిషన్ చైర్పర్సన్ వాసిరెడ్డి పద్మ ఎందుకు ఖండించలేదు. కనిసం వారిని పరామర్శించడానికి కూడా మీ దగ్గర సమయం లేదా అని ఆమె ప్రశ్నించారు.కర్నూలు జిల్లాకి చెందిన హాజీర, అనంతపురం జిల్లా కి చెందిన షాహిదా, ఉమ్మడి చిత్తూరు జిల్లాకు చెందిన మిస్బా, ప్రస్తుతం అనంతపురనికి చెందిన సాధిఖా. వీళ్లకు ఇంత అన్యాయం జరిగిన ఇంతవరకు ప్రభుత్వం దగ్గర నుంచి ఎటువంటి స్పందన కానీ వాళ్ల కుటుంబాలకు పలకరింపు కానీ ప్రభుత్వం దగ్గర నుంచి ఎందుకు రాలేదు, వీళ్లు మహిళలు కాదా, వేరే సామాజిక వర్గానికి చెందిన మహిళలు అయితే ప్రెస్మీట్లో పెట్టి మరి ఖండిస్తారే, ముస్లింల ప్రాణాలు అంటే మీకు అంత చులకనగ ఉందా. ముస్లింల ఓట్లు కావాలి, ముస్లింలు మీ జెండాలు పట్టుకొని మోయాలి, ముస్లింలు మీకు జేజేలు పలకాలి కానీ ముస్లింల ప్రాణ, మాన విషయానికి దగ్గరికి వచ్చేసరికి మీకు ఏమి పట్టవు. ముస్లింలకు ఇచ్చిన హామీలు నెరవేర్చరు, ముస్లింల ఆస్తులను కబ్జాలు చేస్తారు, ప్రశ్నించిన ముస్లింల మీద కేసులు పెడతారు లేకపోతే వాళ్ళను హత మారుస్తారు. ఇవన్నీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ముస్లింలు గమనిస్తున్నారని. ఎప్పుడెప్పుడు ఎన్నికలు వస్తాయా ఎప్పుడెప్పుడు గుణపాఠం చెబుతామని ముస్లింలు ఎదురు చూస్తున్నారని ఆమె తెలిపారు.

# నారా లోకేష్ ను కలిసిన పంతగాని నరసింహ ప్రసాద్



**రైల్వే కోడూరు మేజర్ న్యూస్:** రాష్ట్ర జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ను యువగళం 70 రోజుల విరామం తర్వాత, రెండవ దఫా యువగళం కార్యక్రమానికి వెల్లి లోకేష్ ను కలిసినట్లు వంతగాని నరసింహ ప్రసాద్ ఫోన్ ద్వారావిలేకరులకుతెలిపారు. అదే విధంగా ఆయనదిగ్విజయంగా యువగళంకార్యక్రమాన్నివిజయవంతం చేయాలని మనస్ఫూర్తిగా కోరుకున్నట్లు పంతగాని నరసింహ ప్రసాద్ వివరించారు.

# పులివెందుల అర్బన్ ఎస్సైగా అరుణ్ రెడ్డి



**పులివెందుల అర్బన్ మేజర్‌న్యూస్ :** పులివెందుల అర్బన్‌యస్.ఐగాఅరుణ్‌రెడ్డినియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. వారు గతంలో సి.కే దిన్నె పోలీస్ స్టేషన్ నందు యస్.ఐగా పనిచేసి, ప్రస్తుతంబదిలీపై పులివెందుల అర్బన్ యస్.ఐగా రిపోర్ట్ చేసినట్లు అరుణ్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేస్తానని అసాంఘిక కార్యక్రమాలు జూదం మట్కా అక్రమ మద్యం వాటిపై ప్రత్యేక దృష్టి సారిస్తామని అన్నారు. అనంతరం పులివెందుల పోలీస్ స్టేషన్ సిబ్బంది నూతన ఎస్సైకి అరుణ్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు.

# ముఖ్యమంత్రి ప్రారంభించు అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి చేయాలి

### మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి



**పులివెందుల మేజర్‌న్యూస్ :** పులివెందుల పట్టణంలో పలు ప్రాంతాల్లో జరుగుతున్నటువంటి అభివృద్ధి పనులను నిర్ణీత సమయంలోపు పూర్తి చేయాలనిమునిసిపల్ ఇంచార్జి వై యస్ మనోహర్ రెడ్డి, మునిసిపల్ చైర్మన్ డా వి వర ప్రసాద్ మరియు మునిసిపల్ కమిషనర్ వి వి నరసింహ రెడ్డితో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా వైయస్ మనోహర్ రెడ్డి మాట్లాడుతూ డిసెంబర్ నెలలో ముఖ్యమంత్రి ప్రారంభించు నూతన మునిసిపల్ షాపింగ్ కాంప్లెక్స్ పనులను పరిశీలించారు.అలాగే బాకరా పురం నందు జరుగుతున్న సిమెంట్ రోడ్డు పనులను,భూగర్భ డ్రైనేజీ పనులను పరిశీలించి పనులు త్వరగా పూర్తి అయ్యేలా చూడాలని ఇంజినీరింగ్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ ఇంజనీరు నిత్యానంద రెడ్డి,టౌన్ ప్లానింగ్ అధికారి అజయ్ కుమార్ మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# పడిపూజలో పాల్గొన్న భూపేశ్

**యర్రగుంట్ల మేజర్ న్యూస్ :** కార్తీక మాసం రాగానే మాలదారణ తో భక్తులు పూజలునిర్వహించటంసర్వసరదరనంఅయనప్పటికిఏదోకొత్తదనం సంతరించుకుంటుంది. మండలంలోనీ కోడూరు గ్రామంలో సోమవారం నిర్వహిస్తున్న అయ్యప్ప స్వామి మహా పడిపూజ పాల్గొన్న జమ్మలమడుగు టిడిపి ఇంచార్జీ భూపెష్ సుబ్బిరామిరెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కోడూరు గ్రామ నాయకులుగురుస్వామిలుఅయ్యప్పస్వామిమాలనదారులుప్రజలు పాల్గొన్నారు.



# నారా లోకేష్ యువగళం పాదయాత్ర ఓ సరికొత్త అధ్యాయం

## రాష్ట్ర ప్రజల శ్రేయస్సు కోసమే టిడిపి-జనసేన మైత్రి - మాజీ ఎమ్మెల్యే షాజహాన్ బాషా ,రాందాస్ చౌదరి వెల్లడి



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** టిడిపి అధినేత నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టు నేపథ్యంలో కొద్దిరోజులు విరామం అనంతరం టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర సోమవారం పునఃప్రారంభమైందని,ఈ పాదయాత్ర ఏపీ చరిత్రలో సరికొత్త అధ్యాయంగా నిలిచిపో తుందని మాజీ ఎమ్మెల్యే, మదనపల్లి నియోజకవర్గం టిడిపి నాయకులు షాజహాన్ బాషా పేర్కొన్నారు. సోమ వారం స్థానిక బెంగళూరు బస్టాండులోని తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేక రుల సమావేశంలో జనసేన పార్టీ రాయలసీమ కో-కన్వీనర్ గంగారపు రాందాస్ చౌదరితో కలిసి ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా షాజహాన్ బాషా మాట్లాడుతూ ప్రజల ఆశీస్సులతో ఇప్పటికే యువగళం పాదయాత్ర 2800 కిలోమీటర్లు పూర్తి చేసుకున్నదని, చంద్రబాబు నాయుడిని అక్రమంగా అరెస్టు చేసి వైకాపా ప్రభుత్వం 53 రోజులపాటు జైల్లో పెట్టిన నేపథ్యంలో నారా లోకేష్ కొద్ది రోజుల పాటు పాదయాత్ర విరామం ప్రకటిం చారని, న్యాయస్థానం చంద్రబాబుకు రెగ్యులర్ బెయిల్ మంజూరు చేయడంతో పాదయాత్ర పునఃప్రారంభించడానికి యువనేత సిద్ధమయ్యార న్నారు.మొత్తం 4000 కిలోమీటర్లు అనుకున్న సమయానికి పూర్తి చేస్తారన్నారు.తామంతా యువనేత వెంట నడుస్తామని,జనసేనతో కలిసి వచ్చే శాసనసభ ఎన్నికల్లో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తామని ఆయన స్పష్టం చేశారు.అనంతరం జనసేన నాయకులు చౌదరి మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ ఇప్పటికే ప్రజలకు ఒక స్పష్టమైన సంకేతం ఇచ్చారన్నారు. జనసేన కోసమో,టిడిపి కోసమో,తన కోసమో టిడిపితో మైత్రి పెట్టుకోలేదని కేవలం రాష్ట్ర ప్రజల శ్రేయస్సు,వైకాపా విముక్త ఏపీ కోసమేనని చెప్పడం జరిగిందన్నారు.ముఖ్యమంత్రి జగన్ అనాలోచిత నిర్ణయాల వల్ల రాష్ట్రం భ్రష్టుపట్టిపోయిందన్నారు.ఇటీవల టైటిల్ డీడ్ సమస్యలను రెవెన్యూ శాఖకు ఆపాదిస్తూ జీవోను తీసుకురావడం ఆయన తెలివి తక్కువ తనానికి నిదర్శనమన్నారు.టైటిల్ డీడ్ సమస్యలను కేవలం న్యాయస్థానాల్లోనే పరిష్కరించుకోవాలన్నారు.ఈ నిర్ణయంతో న్యాయవాదులకు తీరని ద్రోహం చేయడం జరిగిందన్నారు.ఈ అంశంపై త్వరలోనే టిడిపి-జనసేన ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేస్తామని,ఈ సమావేశానికి మిత్రపక్షాలు, విపక్ష నాయకులను ఆహ్వానించి న్యాయవాదులకు మద్దతుగా నిలుస్తామన్నారు. టిడిపి-జనసేన మైత్రితో వైకాపా వెన్నుల్లో వణుకు మొదలైందన్నారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు బాలుస్వామి,నవీన్ చౌదరి,నాగూర్ వలి,షంషీర్, పఠాన్ ఖాదర్ ఖాన్,గిరీష్ కుమార్,ఖాజా హుస్సేన్, సంగం హరి,షేక్ సైదు,నాగమణి,జనసేన నాయకులు అడపా సురేంద్ర,నాయిని జగదీష్ టిడిపి-జనసేన నాయకులు పాల్గొన్నారు.

# చల్లా రాజన్న ఆధ్వర్యంలో అన్నదానం కార్యక్రమం



**ప్రొద్దుటూరు మేజర్‌న్యూస్ :** కార్తీక పౌర్ణమి సందర్భంగా సీమాంధ్ర బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు, శ్రీకృష్ణాలయ యాదవ సేవా కమిటీ అధ్యక్షులు చల్లా రాజగోపాల్ ఆధ్వర్యంలో స్థానిక రెండవ పట్టణ పోలీస్ స్టేషన్ దగ్గర ఉన్న శ్రీశ్రీశ్రీ చిన్నమ్మ తల్లి పెద్దమ్మ తల్లి దేవాలయం అన్న ప్రసాదం కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ప్రతి శనివారం మరియు పౌర్ణమి రోజున పట్టణంలో చల్లా రాజగోపాల్ అన్నదాన కార్యక్రమం వస్తున్న పద్ధతి తెలిసిందే. భాగంగా పవిత్రమైన కార్తీక మాసంలో పౌర్ణమి రోజున అన్న ప్రసాద కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమని నాయి బ్రాహ్మణ సంఘం నాయకులు శ్రీనివాసులు తెలిపారు పట్టణంలోని పాదచారులకు నిరాశ్రయులకు చుట్టుపక్కల ప్రాంతాల ప్రయాణికులకు ఎంతో ఉపయోగకరంగా ఉందన్నారు. భవిష్యత్తులో చల్లా రాజగోపాల్ మరెన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించేలా శక్తులు ప్రసాదించాలని ఆయన భగవంతుడిని కోరారు. ఈ కార్యక్రమంలో చల్లా రవిశంకర్ యాదవ్ నల్లం రవిశంకర్ బోడె ప్రసాద్ శివ యేసునాథరెడ్డి, జయ చంద్ర యాదవ్,తదితరులు పాల్గొన్నారు.

# వీరభద్రాలయంలో గుగ్గిళ్ల పూజ

**రాయచోటి టౌన్, మేజర్ న్యూస్ :** దక్షిణ కాశీగా పేరొందిన అన్నమయ్య జిల్లా, రాయచోటిలోని శ్రీ భద్రకాళీ సమేత శ్రీ వీరభద్రస్వామి దేవస్థానం నందు కార్తీకమాసం పౌర్ణమి సందర్భంగా శ్రీ వీరభద్రస్వామి వారికి ఎంతో ప్రీతికరమైన గుగ్గిళ పూజ ఆలయ అర్చకులు, అధికారులు ఘనంగా నిర్వహించారు. ఈ గుగ్గుల పూజలో పాల్గొన్న భక్తులందరికి పూజలు నిర్వహించి పూజలునిర్వహించడమైనదని,అలాగే కర్ణాటక వీరగాసి వారిచే నృత్య ప్రదర్శన నిర్వహించడంజరిగింది.కార్యక్రమంలోఆలయఈవో ఛైర్మెన్‌పోలంరెడ్డి విజయ, ఆలయ ఈవో రమణారెడ్డి, పాలకమండలి సభ్యులు తెలియజేసినారు.



# బూత్ లెవెల్ ఏజెంట్లకు ఓటర్ల లిస్టు పంపిణీ

## మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి



**పులివెందుల మేజర్ న్యూస్ :** వైఎస్సార్సీపీ బూత్ లెవెల్ ఎజెంట్ లకు ఓటర్ లిస్టునుమునిసిపల్ ఇంఛార్జి వైఎస్ మనోహర్ రెడ్డి ,ఛైర్మెన్ వరప్రసాద్, రాష్ట్ర సివిల్ సప్లైస్ డైరెక్టర్ హేల్ గంగాధర్ రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వైయస్ మనోహర్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల ప్రక్రియ ఓటర్ల జాబితా నిర్వహణపై రాజకీయ పార్టీ ప్రతినిధులు పూర్తి అవగాహన కలిగినప్పుడే అపోహలకు తావు ఉండదని పులివెందుల మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి పేర్కొన్నారు.కార్యక్రమం లో జే సి యస్ కన్వీనర్ లు , కౌన్సిలర్ లు , కో ఆప్షన్ సభ్యులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు

# జాతీయస్థాయి పోటీలలో మిట్స్ విద్యార్థుల సత్తా

## - ప్రథమ,ద్వితీయ బహుమతులు కైవసం



**కురబలకోట,మేజర్‌న్యూస్ :** మండలంలోని అంగళ్లు వద్ద గల మదనపల్లె ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (మిట్స్ కళాశాల) నందు ఎం.బి.ఏ విభాగంలో చివరి సంవత్సరము చదువుతున్న బి.సాయి కుషాల్,లింరా నజీరా,సమీర్ అలీ,సాయి సంధ్యా,కృష్ణ కిశోర్ మరియు ముజీబ్ హుస్సేన్ లు మదనపల్లె సమీపంలోని విశ్వం ఇంజనీరింగ్ కళాశాలలో జరిగిన జాతీయస్థాయి పోటీలలో ప్రతిభ కనపరచి మొదటి మరియు రెండవ బహుమతి పొందినట్లుకళాశాలప్రిన్సిపాల్‌డాక్టర్‌సి.యువరాజ్‌అన్నారు.ఈ సంద ర్భంగా సోమవారంఆయనమాట్లాడుతూలోగో ఐడెంటిఫికేషన్, జామ్, బ్రషులేస్ పెయింటింగ్,టెక్‌డిబేట్,జనరల్‌క్విజ్‌పోటీలోమొదటిబహుమతులుపొందినట్లు నజీఫా,సాయిజాహ్నవిలురంగోలి,టెడ్స్‌టాక్స్‌లలోరెండవబహుమతి లభిం చినట్లు ఆయనఅన్నారు.ప్రతిభకనపరచిగెలుపొందినవిద్యార్థులనుకళాశా లకరె స్పాండంట్‌డాక్టర్‌ఎన్.విజయభాస్కర్‌చౌదరి,ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కీర్తినా దెళ్ల, విభాగాధిపతిడాక్టర్‌గీతదేవి,అధ్యాపకులువిద్యార్థులు అభినందనలు తెలియజేశారు.

# ఏపీ బీసీ కమీషన్ సభ్యులు యం.క్రిష్ణప్పను కలసిన పాల ఏకరి సంఘం నేతలు

## - బిసి జనగణన జరిపి చట్టసభలలో ఓబీసీకి రిజర్వేషన్ కల్పించాలని విజ్ఞప్తి





**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ బీ.సీ. కమీషన్‌సభ్యులు,పూర్వపుజిల్లా జడ్జి యం.క్రిష్ణప్పను అఖిల భారత పాల ఏకరి సంక్షేమ సంఘం అధ్యక్షులు రామదాసప్ప నాయుడు,ప్రధాన కార్యదర్శి ఢిల్లీ భాస్కర్ నాయుడులు మర్యాద పూర్వకంగా కలిశారు.ఇందులో పాలఏకరి ఉప కులాలను కేంద్ర ప్రభుత్వ జాబితాలో ఓ.బి.సీల కింద గుర్తించుట గురించి వారిని కలసి విజ్ఞప్తి చేస్తూ వినతి పత్రం అందజేశారు.ఆంధ్రప్రదేశ్ బీ.సీ.కమీషన్ ఛైర్మన్ జస్టీస్ శంకర్ నారాయణ,ఇతర బి.సీ. కమీషన్ సభ్యులు సంయుక్తంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వై.యస్.జగన్మోహన్ రెడ్డికి ఇచ్చిన నివేదిక ప్రకారం పాల ఏకరి కులం దాని ఉపకులాలు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల నందు బీ.సీ.లుగా చలామణి అయ్యేవిధంగా జి.ఓ.తాజాగా ఇచ్చి నందుకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి, బి.సీ.కమీషన్ ఛైర్మన్‌కు బీ.సీ.కమీషన్ సభ్యులు, పూర్వపు జిల్లా జడ్జి యం. క్రిష్ణప్పకు, కమీషన్ సభ్యులకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఏకిల, వ్యాకుల, నాయునివారు, కావలి, తొలగిరి, పాళేగార్,ఏకరిల పేర్లతో పిలవబడుతున్న వారందరూ పాల ఏకరి కులస్థులేనంటూ వీరం దరినీ కేంద్ర ప్రభుత్వం ఓ.బీ.సీ.జాబితాలో గుర్తించడానికి రాష్ట్ర ప్రభుత్వం తరుపున నివేదిక పంపించాలని వారిని కోరారు.అలాగే శ్రీశైలం నందు సత్రం నిర్మించుకోవడానికి ఒక ఎకరా స్థలం కేటాయించాలనిబీ.సీ.కమీషన్ తరుపున ప్రభుత్వానికి నివేదిక పంపించాలని అభ్యర్థించారు. అలాగే బిసి జనగణన జరిపి చట్టసభలలో ఓబీసీ కీ రిజర్వేషన్‌కల్పించాలనివిజ్ఞప్తిచేశారు.ఈ కార్యక్రమంలోఅఖిలభారత పాల ఏకరి సంక్షేమ సంఘం అధ్యక్షులు రామదాసప్ప నాయుడు, ఉపాధ్యక్షులు మనిగే భాస్కర్ నాయుడు,లక్ష్మీ ప్రసన్న,సభాపతి, ప్రధాన కార్యదర్శి ఢిల్లీ భాస్కర్ నాయుడులు కలిసి విజ్ఞాపన పత్రం అందజేయడం జరిగింది. అదే విధంగాభారతదేశరాజధాని న్యూఢిల్లీలో ఆంధ్ర భవన్ నందు ఆదివారం జరిగిన జాతీయ న్యాయ దినోత్సవంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పాల ఏకరి అధ్యక్షులు దివంగత బాలప్పకు అవార్డుతో సత్కారించారు.లీగల్ సర్వీసెస్ రైట్స్ ప్రొటెక్షన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ ప్రత్యేక కార్యక్రమంలో రాష్ట్ర బిసి కమిషన్ సభ్యులు,పూర్వపు జిల్లా జడ్జి ఎం.కృష్ణప్ప మరియు ప్రస్తుత డిఎస్పీ మహబూబ్ బాషాచేతులమీదుగాజ్యోతిరావు పూలే2023 దివంగతపి.బాలప్పకు ఇచ్చిన అవార్డు ను ఆయన కుమారుడు పిబీ లక్ష్మీ ప్రసన్న కుమార్ అందుకున్నారు. బాలప్పఉమ్మడిఆంధ్రప్రదేశ్‌రాష్ట్రపాల ఏకరి అధ్యక్షులుగా కులానికి చేసిన సేవలకు చిత్తూరు జిల్లా కాంగ్రెస్‌ఇంఛార్జ్ గా,ఉపాధ్యక్షులుగా సేవలుఅందించిఎంతో మంది పేదలకు అందించిన సామాజిక సేవలనుగుర్తించిఅవార్డుతోసత్కరించడం జరిగింది.

# భక్తిశ్రద్ధలతో కేదారేశ్వర వ్రతం

## - శివాలయాలకి పోటెత్తిన భక్తులు

**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** కార్తీక పౌర్ణమి పురస్కరించుకొని మదనపల్లి పట్టణంలోని శివాలయాలకు భక్తులు పోటెత్తారు.నీరుగట్టు వారిపల్లి నీలకంఠేశ్వర స్వామి ఆలయం,మడికయ్యల శివాలయం,సోమేశ్వర స్వామి ఆలయాలకు భక్తులు పెద్దఎత్తున తరలివచ్చారు.నిమ్మనపల్లె రోడ్డు,బసినికొండ వద్ద గల శివాలయంలో సోమవారం ఆధ్యాత్మిక వాతావరణంలో కేదారేశ్వర వ్రతం జరిగింది.స్థానిక బసినికొండ బక్తాదుల ఆధ్వర్యంలో జరిగిన వ్రతంలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి కృప కటాక్షానికి పాత్రలు అయ్యారు. దీంతోఆలయంఆధ్యాత్మికశోభను సంతరించుకుంది.ప్రతి ఏటా అనవాయితీగా కార్తీకమాసంలో జరిగే కార్తీక నోములను పెద్ద ఎత్తున హజరై నోచుకొంటారు. ఇందులోభాగంగాజరిగినవేడుకలతోఆలయ ప్రాంగణం భక్తులతో కిక్కిరిసింది.



# ఘనంగా రక్తదాన వైద్య శిబిర కార్యక్రమం



**బద్వేల్ మేజర్ న్యూస్ :** బద్వేల్ పట్టణంలోని రాచపూడి నాగభూషణం పీజీ అండ్ డిగ్రీ కళాశాల యందు ఎన్సిసి డే సందర్భంగా ప్రిన్సిపాల్ సత్యనారాయణ ఆధ్వర్యంలో ఘనంగా రక్తదాన వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో విద్యార్థి విద్యార్థినీలు ఉత్సాహంతో రక్తదాన శిబిరంలో రక్తదానం చేయడం జరిగింది రక్తదానం చేయడం అంటే ఓ మనిషికి జీవనదానం చేయడమే తెలిపారు రక్తదానం చేయడం వల్ల మొత్తం శారీరక ఆరోగ్యానికి కూడా మేలు జరుగుతుంది. రక్తదానం చేసినప్పుడు, ఎర్ర రక్త కణాలకు ఉత్పత్తి చేసే ప్లీహము సరికొత్త శక్తితో పనిచేయడం ప్రారంభిస్తుంది. రక్త ప్లాస్మా మన రోగనిరోధక కణాలైన ల్యూకోసైట్‌లను కూడా పెంచుతుంది. ఇవి చాలా తీవ్రమైన వ్యాధుల నుండి మనలను రక్షిస్తాయి. క్యాన్సర్ ప్రమాదాన్ని తగ్గిస్తుంది రక్తదానం చేయడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి వాటిలో అతిపెద్ద ప్రయోజనం మానసిక ఆరోగ్య సమస్యలు రాకుండా ఉండడం. మీరు రక్తదానం చేసినప్పుడు, గొప్ప సహాయం చేసిననే మంచి అనుభూతి మీకు కలుగుతుంది. ఇది మిమ్మల్ని రిఫ్రెష్‌గా, ఆనందాన్ని కలిగిస్తుంది. ఎవరొక్కరూ అత్యపరిస్థితిలో ఉన్నప్పుడు రక్తం అవసరం అవుతుంది. ఆ అత్యవసర పరిస్థితుల్లో మీరు రక్త దానం చేస్తే ఒకరి ప్రాణాన్ని కాపాడవచ్చు. దీని నుండి వచ్చే ఆనందం మీ మానసిక ఆరోగ్యాన్ని బాగా మెరుగుపరుస్తుంది. మానసికంగా మీరు చాలా దృఢంగా ఉంటారు. ఈ కార్యక్రమంలో కాలేజ్ సిబ్బంది, విద్యార్థి విద్యార్థినీలు పాల్గొన్నారు




# విలేఖరులు కావలెను

17 సంవత్సరాలుగా వెలువడుతున్న ప్రముఖ తెలుగు దినపత్రికలో పనిచేయడానికి మండల, నియోజకవర్గ, జిల్లా స్థాయిలో విలేఖరి, ఆర్.సి. ఇన్‌చార్జి, స్టాఫ్ రిపోర్టర్‌గా పని చేయడానికి వెంటనే దరఖాస్తు చేసుకోండి.

**కడప జిల్లా**
కడప నియోజకవర్గంలో
కడప సిటీ, క్రైం
టౌన్, అర్బన్
జమ్మలమడుగు నియోజకవర్గంలో
జమ్మలమడుగు అర్బన్,
మైలవరం,
పెద్దముడియం

ప్రొద్దుటూరు నియోజకవర్గంలో
ప్రొద్దుటూరు రూరల్, అర్బన్
మైదుకూరు నియోజకవర్గంలో
చాపాడు, ఖాజీపేట,
బీ మఠం
బద్వేలు నియోజకవర్గంలో
బద్వేలు ఆర్సీ ఇన్‌చార్జ్
బద్వేలు టౌన్,అర్బన్

**అన్నమయ్య జిల్లా**
రాయచోటిలో
రాయచోటి క్రైం, సంబేపల్లి
పీలేరు నియోజకవర్గంలో
గుర్రంకొండ
రాజంపేట నియోజకవర్గంలో
ఒంటిమిట్ట, వీరబల్లి
ఓబులవారిపల్లి, పెనగలూరు

మదనపల్లి నియోజకవర్గంలో
మదనపల్లి రూరల్, అర్బన్
తంబళ్లపల్లె నియోజకవర్గంలో
పిటియం, పెద్దమండ్యెం
కడప వైఎస్సార్, అన్నమయ్య జిల్లాలలో అన్ని కేంద్రాల్లో పని చేయడానికి ఆసక్తి కలిగిన అనుభవజ్ఞులైన వారు సంప్రదించ వచ్చును.

సూర్య
యన్.ఆరీఫ్ అలి రీజినల్ మేనేజర్
ఇర్షాద్ బేగ్ బ్రాంచ్ మేనేజర్
సెల్ :
80740 10854
98854 04140
76720 42522


# ఎరువులు,పురుగు మందులు దుకాణాలు తనిఖీ చేసిన ఏఓ

**ముద్దనూరు మేజర్ న్యూస్** : మండలం లోని పలు ఎరువులు,పురుగుమందుల దుకాణాల్లో ఆకస్మిక తనిఖీ లు నిర్వహించి ఎరువుల నమూనాలు సేకరించి నాణ్యత ప్రమాణాలు పరిశీలన కొరకు ల్యాబ్ (ప్రయోగ శాల)కు పంపుతున్నట్లు మండల వ్యవసాయ అధికారి మారెడ్డి.వెంకట కృష్ణారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి మాట్లాడుతూ ప్రతి డీలర్ స్టాక్ రిజిస్టర్లు ప్రతి రోజు సక్రమంగా రాసి ఉంచుకోవాలని తెలిపారు.ధరల పట్టిక రాసి ఉంచుకోవాలని సూచించారు.అలాగే



బిల్లు పుస్తకాలు రాసి ప్రతి రైతుకు నగదు బిల్లు ఇవ్వాలని తెలిపారు.అంతేకాకుండా అనుమతి పొందిన ఉత్పత్తులు ను మాత్రమే అమ్మాలని కోరారు.ఎరువుల నియంత్రణ నియమావళి 1985 ప్రకారం షరతులకు లోబడి అమ్మాలని కోరారు.అలాగే పురుగుమందుల నియంత్రణ చట్టం 1968 ప్రకారం అలాగే పురుగు మందులు రూల్స్1971ప్రకారం డీలర్లు వ్యాపార లావాదేవీలు కొనసాగించాలని తెలిపారు.డీలర్లు చట్టవ్యతిరేకమైన చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకొని లైసెన్స్ లు రద్దు కు సిపార్సు చేస్తామని సూచించారు.ప్రభుత్వం నిర్ణయించిన నిబంధన ప్రకారము వ్యాపారలావాదేవీలు కొనసాగించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా డీలర్లు పాల్గొన్నారు.

# ప్రతి ఇంటికి మన ప్రభుత్వ పథకాలు...



**బద్వేల్ మేజర్ న్యూస్ :** ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి నేతృత్వంలో రాష్ట్రం ఎంతో అభివృద్ధి చెందిందని మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలు అన్ని తూచా తప్పకుండా అమలు చేశారని బద్వేల్ ఎమ్మెల్యే డాక్టర్ దాసరి సుధా పేర్కొన్నారు బద్వేల్ మున్సిపాలిటీలోని జిల్లా కార్యదర్శి ఈగ యద్దారెడ్డి, మున్సిపల్ కమిషనర్ వెంకటకృష్ణారెడ్డి, వార్డు ఇన్చార్జ్ సరితాల మౌలాలి వారి ఆధ్వర్యంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో డాక్టర్ ఎమ్మెల్యే సుధా విచ్చేసి పాల్గొన్నారు ప్రతి గడపను సందర్శించి రాష్ట్ర ముఖ్యమంత్రి అందజేసే ప్రభుత పథకాలు ప్రజలకు అందుతున్నాయా లేదో అని అడిగి తెలుసుకున్నారు అలాగే ప్రభుత్వం అందజేసే పథకాలను కూడా ప్రజలకు వివరిస్తూ ఉపయోగించుకోవాలని అన్నారు ప్రజల అభివృద్ధి కోసమే ఎన్నో పథకాలు ప్రవేశపెట్టారని ప్రతి ఒక్క ఇంటికి ఏదో ఒక పథకం ద్వారా లబ్ధి చేకూరి ఉందని పేర్కొన్నారు మహిళల అభివృద్ధి విద్యాభివృద్ధి వైద్యం వంటి పథకాలతో పాటు అన్ని పథకాల ప్రజలకు ఎంతో ఉపయోగపడుతున్నాయని పేర్కొన్నారుఈకార్యక్రమంలోవైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు వెంకటేశ్వర్లు, కౌన్సిలర్ సత్యనారాయణ, పుత్త శ్రీ రాములు, కౌన్సిలర్ రజినీకాంత్, ఆగస్టీన్ బాబు, వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు చెన్నకృష్ణారెడ్డి, ఉమర్, గురువు రెడ్డి, కౌన్సిలర్ ఓబుల్ రెడ్డి, దాసరి శ్రీనివాసులు, ముస్లిం మైనార్టీలు, సచివాల సిబ్బంది అన్ని శాఖల అధికారులు తదుపరులు పాల్గొన్నారు

# శివాలయాలకు పోటెత్తిన భక్తులు..!

- క్యూలో దేవుని దర్శించుకున్న భక్తులు
- భక్తులకు అన్నదానాలు
- హరి భజనలు, కోలాటాలు



మల్లెం గుండంలోని ఈశ్వర స్వామి

**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** మండలపరిధిలోని శివాలయాల్లో భక్తులు పోటెత్తారు. రెండవ కార్తీక సోమవారం, కార్తీక పౌర్ణమి సందర్భంగా తెల్లవారు జామున నుంచి భక్తుల తాకిడి ఎక్కువైంది. మండల పరిధిలోనిపాత దువ్వూరులోని భీమలింగే శ్వర స్వామి ఆలయంలో శివపార్వతులకు ప్రత్యేకపూజల నిర్వహించారు. అర్చనలు, అభిషేకాలు అనంతరం భక్తులకు దర్శనార్థం ఆలయ అధికారులు ఏర్పాట్లు చేశారు. పెద్ద ఎత్తున మహిళలు ఆలయ ప్రాంగణంలో దీపాలను వెలిగించి, పూజలుచేసితమ మ్రొక్కులను తీర్చుకు న్నారు.అలాగేమండ లంలోని పుల్లారెడ్డిపేట, కానుగుడూరు, ఇడమడక, గోపులాపురం క్రాస్ రోడ్డు వద్ద గల శివాలయాల నందు గుడిపాడు, చింతకుంట, గొల్లపల్లె పెద్ద సింగన పల్లె, నీలాపురంలోని కొండ్రాయ ఈశ్వర స్వామి సన్నిధి నందు నల్లమల్ల అడవుల్లో వెలసి ఉన్న మల్లె గుండం నందు వెలసిన శివాలయాలకు భక్తులు వెళ్లి శివ పార్వతులను దర్శించుకొని కార్తీక దీపాలను వెలిగించారు. అలాగేఅన్నదానకార్యక్రమాలు ఏర్పాటు చేశారు .రాత్రికిహరిభజనలు నిర్వహిం చారు. కార్తీక పౌర్ణమి పురస్కరించుకునిచిన్నసింగన పల్లె గ్రామంలో కోలాటంనిర్వహించారు. ఈకోలాటంచూసేందుకుచుట్టు పక్కలగ్రామాలనుంచిపెద్దఎత్తునప్రజలుహాజరయ్యా రు. వచ్చినభక్తులందరికీరాత్రికిప్రసాదంపంపిణీ చేశారు.



సింగన పల్లెలో కోలాటం వేస్తున్న మహిళలు


సూర్య
పాఠకులకు విజ్ఞప్తి

సూర్య పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. నేటి దినపత్రిక సూర్యలో ప్రచురితమయ్యే కథనాలు, వార్తలు మీకు నచ్చిన, నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తీసుకువస్తే మేము వార్తలను మరింత ఆసక్తికరంగా తీర్చిదిద్దడానికి వీలవుతుంది.

9885404140 ఫోన్ నెంబర్‌కు ప్రతి రోజూ ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల మధ్య మీ అభిప్రాయాలు తెలియజేయవచ్చు. మీరు చెప్పేది క్లుప్తంగా సూటిగా పద్ధతిగా వుండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగప డుతున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు.

అభిప్రాయాలు పంపదలిస్తే...

**ప్రజా స్పందన, నేటి దినపత్రిక సూర్య**
వైఎస్ఆర్ కడప, అన్నమయ్య జిల్లాలు
8074010854,9885404140
ఈ నెంబర్లకు సంప్రదించండి


# టూ టౌన్ ఎస్ఐగా ఇనయతుల్లా



**మదనపల్లి క్రైమ్ మేజర్ న్యూస్ :** మదనపల్లి రెండవ పట్టణ పోలీస్ స్టేషన్ ఎస్ఐగా ఇనయతుల్లా సోమవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ పనిచేస్తున్న ఎస్ఐ హేమాద్రిని విఆర్ కు పంపుతూ జిల్లా ఎస్పీ కృష్ణారావు ఉత్తర్వులు జారీచేసిన విషయం విధితమే. కాగా హేమాద్రి స్థానంలో రాయ చోటిలో పనిచేస్తున్న ఇనయతుల్లా జిల్లా ఎస్పీ ఆదేశాలతో మదనపల్లి రెండవ పట్టణ ఎస్సైగా బాధ్యతలు స్వీకరించారు. ఎస్సై మాట్లాడుతూ.. ప్రజలు సమస్యలు ఏవైనాఉంటేతనదృష్టికితీసుకువస్తేపరిష్కరిస్తానని చెప్పారు. అలాగే పట్టణంలో నేరాలు నియంత్రనకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు.

# అయ్యప్ప స్వాములకు అన్నదానం చాలా పుణ్యం



**రామాపురం మేజర్‌న్యూస్ :** అయ్యప్ప స్వాములకు అన్నదానం చేయడం చాలా సంతోషంగా ఉందని శ్రీమన్నారాయణ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ కరస్పాండెంట్ రేఖం నారాయణ అన్నారు. స్థానిక హరిహర ఆలయంలో సోమవారం అయ్యప్ప స్వామి భక్తులకు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్ర మానికి లక్కీ రెడ్డిపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ కర్ణపు విశ్వనాథరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై అయ్యప్ప స్వామి భక్తులకు అన్నదానం కార్యక్రమం లో పాల్గొ న్నారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ మాట్లాడుతూపవిత్రమైనకార్తీకమాసం లో41 రోజు లు కఠోర దీక్ష చేపడుతున్న అయ్యప్ప స్వాములు అయ్యప్ప స్వామికి నిత్యం పూజలు చేస్తూ ఉంటారని వారికి అన్నదానం చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. ప్రతి ఒక్కరూ డబ్బులువృధా చేయకుండా ఇలాకార్యక్రమా లకు అయ్య ప్ప స్వాము లకు అన్నదానం చేయడం బాగుంటుంద న్నారు. ప్రతి ఒక్కరిలోభక్తి భావం పెం పొందిం చుకో వాలన్నారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప భక్తులు గురుస్వామి రమణయ్య సుబ్బరాయుడు నరసింహులు రామ్మోహన్ రెడ్డి శంకర్‌రెడ్డి చంద్ర శేఖర్ రెడ్డి అయ్యప్ప స్వామి భక్తులు పాల్గొన్నారు.

# ప్రత్యేక శ్రద్ధతో ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి

జాయింట్ కలెక్టర్ ఫర్మన్ అహ్మద్ ఖాన్





**అన్నమయ్య బ్యూరో,మేజర్‌న్యూస్ :** జగనన్నకు చెబుదాం-స్పందన కార్యక్రమంలో భాగంగా ప్రత్యేక శ్రద్ధతో ప్రజల సమస్యల పరిష్కా రానికి కృషి చేయా లని జాయింట్ కలెక్టర్ ఫర్మన్ అహ్మద్ ఖాన్ అధికారులను ఆదేశించారు. సోమ వారం కలెక్టరేట్లోని స్పందన హాలు నందు ప్రజా ఫిర్యాదుల స్వీకరణ జగనన్నకు చెబుదాం స్పందన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో జేసి ఫర్మన్ అహ్మద్ ఖాన్, డిఆర్వో సత్యనారాయణ, ఎస్డిసి శ్రీలేఖలు ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా జేసి మాట్లాడుతూ పిర్యాదుదారుల విజ్ఞప్తులను సంబంధిత అధికారులు .. క్షేత్ర స్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేయాలన్నారు. నిర్ణీత గడువులోపు అర్జీదా రుడు సంతృప్తిచెందేలా అర్జీలను నాణ్యతగా పరి ష్కరించాలని ఆదేశించారు. పెండింగ్ దరఖాస్తులు, బియాండ్ ఎస్ఎల్ఏ, రీఓపెనింగ్.. లేకుండా సంతృప్తి స్థాయి పెరిగేలా అర్జీలను పరిష్కరించాల న్నారు. అనంతరం అర్జీదారులనుండి వారు అర్జీలను స్వీకరించారు.స్పందన ద్వారా ప్రజల నుండి అందిన విజ్ఞప్తులలో కొన్నివీరబల్లి మండలం గుర్రప్ప గారి పల్లెకు బి. నాగన్న జీవనోపాధి నిమి త్తం కువైట్ కి వెళ్ళిన తన కుమార్తె తిమ్మవరపు రెడ్డెమ్మ 2013 సంవత్సరంలో కువైట్లో మృతి చెందినట్లు కువైట్ ఎంబసీ వారు లేఖ వ్రాశారని కోర్టు ఆదేశాల మేరకు ఇండియా ఎంబసీ వారు కువైట్ దేశానికి నష్టపరిహారం చెల్లించాలని 2022 నవబరులో తెలిపియున్నారు. కానీ ఇప్పటివరకు అందుకు సంబంధించి నష్టపరిహారం మాకు అంద లేదు. దయచేసి నష్టపరిహారం మంజూరు చేయించి కుటుంబాన్ని ఆదుకోవాలని జాయింట్ కలెక్టరుకు అర్జీ సమర్పించారు.ఈ స్పందన కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు

# టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పాదయాత్ర జయప్రదం కావాలని అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజలు చేసిన టిడిపి నేత గంటా నరహరి



**రాజంపేట ప్రతినిధి మేజర్ న్యూస్ :** రాజంపేట పట్టణంలోని అయ్యప్ప స్వామి ఆలయంలో తెలుగుదేశం పార్టీ రాజంపేట నియోజకవర్గ నాయకుడు గంటా నరహరి టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పాదయాత్ర జయ ప్రదం చేయాలని ప్రత్యేక ప్రజలు నిర్వహిం చారు.సోమవారం కార్తిక పౌర్ణమి సందర్భంగా అయ్యప్ప స్వామి ఆలయ కమిటీ సభ్యులు ప్రత్యేక ఆహ్వానం పలికారు. ఈ సందర్భంగాస్వామివారికిప్రత్యేక పూజలు నిర్వ హించారు. అలాగే రాజంపేట టిడిపి రూరల్ అధ్యక్షులు గన్నే సుబ్బనరసయ్య జన్మదిన వేడుకలను అయ్యప్ప భక్తుల మధ్య నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వామి ఆలయ కమిటీ సభ్యులు పాల ప్రకాష్, ఆదినారాయణ, వెంకటేశ్వర్లు రెడ్డి,దాముఆచారి, చంద్రమౌళి, కొండా సత్యనారాయణ, నాగరాజు, టిడిపి నేతలు పోలీ రమణ రాజు, నాగ మునిరెడ్డి, సంతోష్, బొబ్బిలి రాయుడు,ఆకుల సుబ్బరాయుడు, సునీల్, జగన్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# ఏబీవీపీ 69వ జాతీయ మహాసభల పోస్టర్లు విడుదల...



**బద్వేల్ మేజర్‌న్యూస్ :** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) బద్వేలు శాఖ ఆధ్వర్యంలో ఏబీవీపీ 69వ జాతీయ మహాసభలకు సంబంధి ంచిన పోస్టర్ ను ఈరోజు బద్వేలు లోని గౌతమ్ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ రవికుమార్ చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ఏబీవీపీ కడప జిల్లా కన్వీనర్ అభిలాష్ మాట్లాడుతూ అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ యొక్క అమృత మహోత్సవ సంవత్సరంలో భాగంగా డిసెంబరు 7 నుండి 10వ తేదీ వరకు జాతీయ మహాసభలు ఢిల్లీ లో నిర్వహించడానికి సన్నాహాలు చేస్తోందని, 69వ జాతీయ మహాసభలకు సంబంధించిన పోస్టర్ ను ఈరోజు ఆవిష్కరించడం జరిగిందని అన్నారు. ఏబీవీపీ జాతీయ మహా సభలకు దేశంలోని అన్ని ప్రాంతాల నుండి విద్యార్థు లను ఒక దగ్గరకి చేర్చే థీమ్‌తో ఈ కార్యక్రమం నాలుగు రోజులపాటు జరుగుతుందని అన్నారు. ఎబివిపి 75 వసంతాల సందర్భంగా ఈ సంవత్సరం అమృత్ మహోత్స వాలను నిర్వహించు కుంటుందని, ఇందులో భాగంగా ఈ కార్యక్రమం లో ఎబివిపి యొక్క సంస్థాగత చరిత్ర మరియు ఎబివిపి నాయకత్వం వహించిన ఉద్యమాలను గురించి ప్రముఖంగా ప్రస్తావించడం జరుగుతుం దని. అదేవిధంగా భారత దేశ వ్యాప్తంగా విద్యార్థుల సమస్యలు పరిష్కరి ంచడంలో ఎబివిపి చేసిన సేవలను ప్రముఖంగా కొనియడాటం జరుగుతుం దని,అదేవిధంగా ఈ మహాసభలల్లో విద్యారంగంలో పరివర్తన, దేశవ్యాప్తంగా విద్యార్థి యువత కేంద్రీత అంశాలను ప్రముఖంగా ప్రస్తావించడం జరుగు తుంది. ఈ కార్యక్రమంలో దేశవ్యాప్తంగా విద్యా ర్థులు,ఉపాధ్యా యులు ప్రముఖ విద్యావేతలు పాల్గొని అనేక అంశాలపై అర్థవంతమైన చర్చలను చేయడం జరుగుతుందని మరియు నూతన జాతీయ విద్యా విధానం, ఎబివిపి భవిషత్ ప్రణాళిక మరియు దేశ వ్యాప్తంగా వున్న విద్యార్థి సంఘాలు మొదలైన అం శాల పై చర్చించడం జరుగుతుందని మరియు విద్యా రంగ సమస్యలు జాతీయ అంశాల పై తీర్మానాలు ప్రవేశపెట్టి సమగ్రంగా చర్చించి తీర్మానాలను ఆమోదిస్తారని అన్నారు. ఈ మహాసభలు ఢిల్లీలో గల బురారి లో డి.డి.ఏ గ్రౌండ్ లో నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కడప జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ రమణ, ప్రసాద్, వినయ్ కుమార్ విద్యార్థులు పాల్గొన్నారు.

# కార్తీక పౌర్ణమి సందర్భంగా 700 మందికి అల్పాహారం విందు ఏర్పాటు చేసిన ముస్లిం సోదరుడు షంషేర్



**రైల్వే కోడూరు మేజర్‌న్యూస్:** రైల్వే కోడూరు పట్టణంలోని ప్రధాన రహదారిలో పక్కనున్న శ్రీ భుజంగేశ్వర దేవాలయం నందు ముస్లీం సోదరుడు బిస్మిల్లా బిర్యాని సెంటర్ యజమాని షంషేర్ 700 మందికి అల్పాహార విందును ఏర్పాటు చేసి భక్తిని చాటుకున్నాడు. ప్రతి ఏటా కార్తీక మాసం పౌర్ణమినందు భక్తులకు అల్పాహారం వింధును ఏర్పాటు చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ భుజంగేశ్వర దేవాలయ చైర్మన్ పోకల సుబ్బరాయుడు వారి కుమారులు పాల్గొన్నారు. అదేవిధంగా కార్తీక మాసాన్ని పురస్కరించుకుని భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చక్కటి ఏర్పాట్లు చేసి భక్తుల మన్నలను ఆలయచైర్మన్ అందుకున్నారు.

# ఆంజనేయ స్వామికి కార్తీక పౌర్ణమి సందర్భంగా ప్రత్యేక పూజలు



**రాజంపేట ప్రతినిధి మేజర్ న్యూస్ :** రాజంపేటలోని వైబియన్ పల్లి గ్రామంలో కలిసి ఉన్న శ్రీశ్రీశ్రీ అభయ ఆంజనేయ స్వామి దేవస్థానం నందు కార్తీక పౌర్ణమి సందర్భంగా ప్రత్యేక పూజలు అభిషేకాలు ఆకు పూజ వడమాలపూజనిర్వహించడం జరిగింది భక్తాదులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపాకటాక్షము తీర్థప్రసాదాలు స్వీకరించడం జరిగింది. ఆలయ ప్రధాన అర్చకులు అప్పలాచారి ఆలయ ధర్మకర్త పోతు గుంట రమేష్ నాయుడుఒక ప్రకటన లో తెలిపారు.

# శివ నామస్మరణతో మార్మోగిన భ్రమరాంబిక. మల్లికార్జునస్వామి ఆలయం

**పీలేరు మేజర్‌న్యూస్ :** అన్నమయ్యజిల్లా పీలేరు కార్తీక సోమవారంతో పాటు కార్తీకపౌర్ణమి సందర్భంగా తెల్లవారి జాము నుండి భక్తులు పుణ్య స్నానాలుఆచరించిప్రత్తేక ప్రార్థనలతో,అత్యంత భక్తిశ్రద్ధలతో కార్తీకదీపాలు వెలిగించారు. కార్తీకమాసం రెండో సోమవారం కార్తీకపౌర్ణమి కావడంతో భక్తులతోఆలయంపోటెత్తింది. శివనామస్మరణతోఆలయంమార్మోగింది. ఆల యఅర్చకులుకుమార్‌స్వామి,స్వామివారికి వివిధరకాల పుష్పాలంకరణ చేసి మొక్కుబడులుతీర్చుకొన్నభక్తులకుఅభిషేకం,తీర్థప్రసాదాలు అందజేశారు.

# పరిశుద్ధ పేతురు,పరిశుద్ధ పౌలు చర్చి తిరునాళ్ళు పోస్టర్ విడుదల

**కలసపాడు మేజర్‌న్యూస్ :** కలసపాడు లోని సగిలేరు ఒడ్డున ఉన్న పరిశు ద్ధ. పేతురుపరిశుద్ధ. పౌలుచర్చి136వవార్షికోత్సవం (తిరు నాళ్ళ) డిసెం బర్ 2, 3వ తేదీలలో జరగనున్నది. దీనికి సంబంధించి చర్చి పోస్టర్, ఆహ్వానం పత్రికలను బిషప్ కమిషరి రైట్.రెవరెండ్.డాక్టర్.పి. ఐజాక్ వరప్రసాద్ విడుదల చేశారు. చర్చి తిరునాళ్ళకుఅందరూవచ్చి దేవుని ఆశీ ర్వాదాలుపొందాలన్నారు. కార్యక్రమంలోరెవరెండ్. సంజయ్ మధు,బేబీ స రోజ,రవిక్రిస్తుదారి,శ్రీనివాస్‌పాల్,మోజెస్,రవి,ప్రవీణ్(చిన్ను) పాల్గొన్నారు.



## కాలనీకి దారి సమస్య పరిష్కరించండి



**ములకలచెరువు, మేజర్‌న్యూస్ :** ములకలచెరువు మండలం వేపూరు కోట గ్రామపంచాయతీ ఉమాశంకర్ కాలనీవాసులకు దారి సమస్య పరిష్కరించాలని శుక్రవారం సిపిఐ నాయకులు తహసిల్దార్ కార్యాలయం వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాలనీ వాసులు దారి లేకుండా ఇబ్బంది పడుతుంటే అదే గ్రామానికి చెందిన ఒక వ్యక్తి దౌర్జన్యంగా భూమి మాదిని కాలనీవాసులకు దారి లేకుండా దారికి అడ్డంగా ఇంటి నిర్మాణం చేపట్టడం జరిగిందన్నారు. ఎన్నోసార్లు కాలనీవాసులు అధికారులకు విన్నవించుకున్న పట్టించుకోవడంలేదని తెలిపారు. ఇంటి నిర్మాణం ఆపాలని కాలనీవాసులు తెలిపిన దౌర్జన్యంగా ఇంటి నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వెంటనే కాలనీవాసులకు దారి సమస్య పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ప్రజా సంఘాలతో కలుపుకుని తహసిల్దార్ కార్యాలయం వద్ద పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తామని సిపిఐ నాయకులు అంజనప్ప, ఆనంద్ తెలిపారు. అనంతరం తహసిల్దార్ కు శ్రీనివాసులకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలోకాలనీ వాసులు షేక్ నజ్మా,షేక్ షబానా,మేరీ, మంజుల, అంజలి, రెడ్డమ్మ,షాహినా, చంద్ర, ఆదిమూర్తి, సిపిఐ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వెలిదండ్ల దేవరకోన కార్తీక పౌర్ణమి మహోత్సవం

**లింగాల మేజర్ న్యూస్:** లింగాల మండలంలోని వెలిదండ్ల గ్రామ సమీపాన వెలసీయున్న శ్రీ వరద రాజుల స్వామి దేవస్థానములు వద్ద కార్తీక పౌర్ణమి సందర్భంగా సోమవారం కార్తీక సంబరాలు అంగరంగ వైభవంగా జరిగాయి. అలాగే ఆ దేవస్థానం దగ్గర భాగవత సప్తాహము మరియు హెూమం నిర్వహించారు.సోమవారం చివరి రోజు కావున అక్కడ పూజా కార్యక్రమాలు వెలిదండ్ల గ్రామ ప్రజలు వనభోజన కార్యక్రమాలు నిర్వహించారు అలాగే కార్తీక పౌర్ణమి రోజు దీపాలు వెలిగించిస్వామివారికి కాయ కర్పూరాలతో స్వామివారిని ఆరాధించారు. అలాగే కోలాటాలతో భక్తులు తిలకించారు. వరదరాజుల స్వామి భక్తులు కోరుకున్న కోర్కెలు నెరవేరుస్తారని ఆ గ్రామాల ప్రజలు అన్నారు.

## రేషన్ కార్డుదారులకు డిసెంబర్ నెలలో రాగులు, జొన్నలు పంపిణీ



**రాయచోటి టౌన్, మేజర్‌న్యూస్ :** అన్నమయ్య జిల్లాలోని రేషన్ కార్డుదా రులకు ప్రజాపంపిణీ వ్యవస్థ ద్వారా డిసెంబర్ నెలకు రాగులు, జొన్నలు పంపిణీ చేయబడునని జాయింట్ కలెక్టర్ ఫఫర్మాన్ అహ్మద్ ఖాన్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇందులో భాగంగా కార్డుదారులు 1 కేజీ నుండి 3 కేజీల వరకు బియ్యం బదులుగా రాగులు లేదా జొన్నలు తీసుకొనవచ్చునని, మిగతా బియ్యమును ఉచితముగా పొందవచ్చున న్నారు. ఈ మేరకు సంబంధిత శాఖాధికారులు, సిబ్బంది, డీలర్లు, ఎండియూ ఆపరేటర్లు తగు చర్యలు తీసుకోవాల్సిందిగా ఆదేశించినట్లు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## వైభవంగా షిర్డీ సాయిబాబా ఆలయంలో జ్వాలా తోరణం...



**బి.కొత్తకోట, మేజర్ న్యూస్ :** బి. కొత్తకోట నగరపంచాయతీపరిధిలోని శ్రీ షిర్డీ సాయి బాబా ఆలయంలో దీపారాధన, వైభవంగా జ్వాలా తోరణం కార్యక్రమాన్ని ఆలయ కమిటీ సభ్యులు వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు,పుష్పాలంకరణ,అర్చనలు చేశారు. అనంతరం ఆలయంలో దీపాలం కరణ చేసి, శివలింగమునకు ప్రత్యేక పూజలు, జ్వాలాదీపం (పాగా) వెలిగించి బాబాకు దివ్య దర్శనంకల్పించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీసభ్యులుభక్తులకు తీర్థప్రసాదాలు అందజేసి, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

# ఫిర్యాదుదారులకు నాణ్యమైన పరిష్కారం అందించాలి





### జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు

**కడప, మేజర్‌న్యూస్ :** "స్పందన" కార్యక్రమంతో పాటు..మండల స్థాయిలో నిర్వహిస్తున్న "జగనన్నకు చెబుదాం" అర్జీలకు సత్వర పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్లోని స్పందన



హాలు నందు.. ప్రజా ఫిర్యాదుల స్వీకరణ "స్పందన" కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్ర మానికి జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు తోపాటు జేసీ జి.గణేష్ కుమార్, అసిస్టెంట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, డిఆర్వో గంగాధర్ గౌడ్, డిప్యూటీ కలెక్టర్లు కౌసర్ భాను, ప్రత్యూష లు హాజరై ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు మాట్లాడుతూ ఫిర్యాదులకు అధికారులు క్షేత్ర స్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేయాలన్నారు. అర్జీదారుడు సంతృప్తి చెందేలా నిర్ణీత గడువులోపు తప్పనిసరిగా పరిష్కరించాలని సూచిస్తూ.. అనంతరం అర్జీదారుల నుండి వారు అర్జీలను స్వీకరించారు.ఈ కార్యక్ర మంలో సిపివో వెంకట రావు, డిఆర్డీఏ పీడి ఆనంద్ నాయక్, ఆర్ డబ్ల్యూఎస్ ఎస్ఈ వీరన్న, జిల్లా వ్యవసాయ అధికారి జేడీ నాగేశ్వరరావు, పంచాయతీరాజ్ ఎస్ఈ శ్రీనివాస రెడ్డి, హౌసింగ్, డ్వామా, ఐసిడిఎస్ పీడిలు కృష్ణయ్య, యదుభూషన్ రెడ్డి, శ్రీలక్ష్మీ లు, ఎస్ సి కార్పొరేషన్ ఈడి వెంకట సుబ్బయ్య, బిసి సంక్షేమ శాఖ అధికారి బ్రహ్మయ్య, అదనపు డిఎమ్ హెచ్ ఓ డా. ఉమామహేశ్వరరావు, జిజిహెచ్ సూపరింటెండెంట్ డా.రమాదేవి, ఎల్డిఎం దుర్గా ప్రసాద్, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.







## యస్.టి.యు. మండల అధ్యక్ష కార్యదర్శులుగా ఎన్.రవీంద్రానాథ్ రెడ్డి,ఇస్మాయిల్





**సుండుపల్లె మేజర్‌న్యూస్ :** యస్.టి.యు. రాయచోటి రీజియన్ సమావేశంలో8మండలాలఎన్నికలునిర్వహించిమండల శాఖలను ఎన్ను కున్నారు. సుండుపల్లి మండల అధ్యక్ష,కార్యదర్శులుగా ఎన్. రవీంద్ర నాథ్ రెడ్డి ఇస్మాయిల్ ఆర్థిక కార్యదర్శిగా పి.మణికంఠ ప్రసాద్ జిల్లా కౌన్సిలర్లుగాగణపతి,ఆరిఫుల్లా,భీమ్లానాయక్,కృష్ణా నాయక్,కమిటీ సభ్యు లుగా నాగరాజ నాయక్, వెంట్రమణ నాయక్, ఆంజనేయులు, అజీజూర్, జాబీవుల్లా,రాంప్రసాద్,వెంకటరెడ్డి , అంజద్, భాస్కర్,పద్మావతి,నాగరత్న లను ఎన్నుకున్నారు ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యలుపరిష్కారానికిపాఠశాలలబలోపేతానికి కృషిచేస్తామని తెలియజేశారు

## శాకంబరీ అలంకారంలో పార్వతి దేవి



**వల్లూరు మేజర్ న్యూస్:** కార్తిక పౌర్ణమి సందర్భంగా సోమవారం మండల కేంద్రమైన వల్లూరులోని భవాని శంకర స్వామి దేవాలయంలో శాకంబరి దేవిగా పార్వతి దేవి అమ్మవారు భక్తులకు దర్శనం ఇచ్చారు, ఈ ఆలయంలో కార్తీకమాస పూజలు అత్యంత ఘనంగా నిర్వహించారు, పెద్ద ఎత్తున మహిళా భక్తులు పాల్గొని కార్తీక దీపాలను వెలిగించారు..

## సమస్యల పోయిన పోరాడే హక్కు కోల్పోతాం

**– టిడిపి ఇన్చార్జ్ భూపేష్ రెడ్డి**



**కొండాపురం మేజర్ న్యూస్ :** కొండాపురం మండలం కోనవారి పల్లి గ్రామంలో భవిష్యత్తుకు గ్యారెంటీ బాబు షూరిటీ కార్యక్రమాన్ని జమ్మలమడుగు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ భూపేష్ రెడ్డి నిర్వహించారు , కార్యక్రమంలోని భాగంగా మొదటగా గ్రామానికి విచ్చేసిన భూపేష్ రెడ్డికి గ్రామ నాయకులు పూలమాలలు వేసి, బాణసంచా పేల్చి భారీ జన సమూహంతో స్వాగతం పలికారు. అనంతరం కార్యకర్తలు నాయకులతో కలిసి రామాలయం, పెద్దమ్మ తల్లి కి టెంకాయ కొట్టి పూజలు నిర్వహించి గ్రామంలోని ప్రతిగడప తిరుగుతూ రాష్ట్ర ప్రజల కోసం బాబు ప్రవేశపెట్టిన భవిష్యత్తు గ్యారెంటీ మేనిఫెస్టో వివరాలను పొందుపరిచిన బాండ్ పత్రాన్ని ఇంటిలోని సభ్యుల వివరాలను నింపి వారి కుటుంబానికి చంద్రన్న అధికారంలోకి వచ్చిన వెంటనే చేయు సాయాన్ని క్లుప్తంగా వివరిస్తూ రానున్న సార్వత్రిక ఎన్నికలలో సైకిల్ గుర్తుకు ఓటు వేసి చంద్రబాబు గారిని ముఖ్యమంత్రి చేసుకొని తనను ఎమ్మెల్యేగా గెలిపించి రాష్ట్ర ప్రగతిలో భాగస్వామ్యులు కావాలని కోరారు. పొరపాటున తిరిగి వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వస్తే రాష్ట్రం అన్ని విధాలా దివాలా తీస్తుందని రాష్ట్ర ప్రజలు సమస్యలపై అడిగే, పోరాడే హక్కు కోల్పోతారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఐ టి డి పి పార్లమెంట్ అధ్యక్షుడు గోవర్ధన్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి రమణారెడ్డి మండల అధ్యక్షులు గండ్లూరు నాగేశ్వర్రెడ్డి, బుక్కపట్నం పెద్దిరాజు కోనవారి పల్లె గ్రామ నాయకులు వెంకట రెడ్డి, వంశీ కృష్ణారెడ్డి, మాధవరెడ్డి, దేవదాసు రెడ్డి,ప్రభాకర్ రెడ్డి,కృష్ణారెడ్డి, శేఖర్‌రెడ్డి, లక్ష్మీనారాయణ రెడ్డి, ప్రతాపరెడ్డి మరియు మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, దేవగుడి కుటుంబ, అభిమానులు పాల్గొన్నారు.

# వైకాపా నుండి తెలుగుదేశం పార్టీలోకి పుట్టా సుధాకర్ యాదవ్ సమక్షంలో పుల్లూరు మాలవాడలో 50 కుటుంబాలు చేరిక

**మైదుకూరు మేజర్ న్యూస్:** మండల కేంద్రమైన ఖాజీపేటలోని పుల్లూరు పంచాయతీ పరిధిలోని పుల్లూరు మాలవాడల మరియు మాదిగవాడ లో సోమవారం రోజున భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం లో భాగంగా టిడిపి మైదుకూరు నియోజకవర్గం ఇన్చార్జ్ పుట్ట సుధాకర్ యాదవ్ మండలంలోని టిడిపి నాయకులతో కలిసి డోర్ టు డోర్ తిరుగుతూ టిడిపి పథకాల గురించి గ్రామంలోని మహిళలకు ఆయన వివరించారు అనంతరం పుల్లూరు మాలవాడకు చెందిన కమ్మ.నరసింహులు , మీసాల.విజయ్ మోహన్ ఆధ్వర్యంలో టి.టి.డి మాజీ చైర్మన్ టి.డి.పి మైదుకూరు నియోజకవర్గం ఇంచార్జ్ పుట్ట.సుధాకర్ యాదవ్ సమక్షంలో వైయస్ కాంగ్రెస్ పార్టీ నుండి 50 కుటుంబాల ప్రజలు టి.డి.పి తీర్థం పుచ్చుకున్నారు ఈ సందర్భంగా పుట్ట.సుధాకర్ యాదవ్ మాట్లాడుతూ వై.సి.పి ప్రభుత్వం పై గ్రామ ప్రజలు విసుగు చెంది తెలుగుదేశం పార్టీలోకి చేరారని వారికి



తెలుగుదేశం పార్టీ నేను ఎప్పుడు అండగా ఉంటానని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు ఈ కార్యక్రమంలో నంద్యాల.సుబ్బయ్య యాదవ్ గోవింద్.సుబ్బయ్య కమలాపురం.ఫరూక్ జొన్నవరం.శివారెడ్డి



మీసాల.రమేష్,మీసాల.రవి, ఎద్దు.మునెయ్య మీసాల.బాబు జంబారపు.నాగేంద్ర బి.సుభాష్ చంద్ర బోస్ బి.సురేంద్ర బి.రవీంద్ర వర్ర.సత్యానందరావు చాపాటి.రామ లక్ష్మయ్య గ్రామంలోని యువకులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# చిరుధాన్యాల ప్రాసెసింగ్ పై రైతులకు శిక్షణ..

**కడప మేజర్ న్యూస్:**చిరుధాన్యాల ప్రాసెసింగ్ విధానంపై రైతులకు శిక్షణ ఇచ్చేందుకు ఔట్ లెట్ యూనిట్లను సోమవారం సందర్శించడం జరిగింది, ఊటుకూరు ఏరువాక కేంద్రం వ్యవసాయ సాంకేతిక యాజమాన్య ఆత్మ కడప వారి సహకారంతో చిరుధాన్యాల విలువ జోడింపు పై నైపుణ్య శిక్షణ కార్యక్రమంలో భాగంగా ఔట్ లె ట్ విజ్ఞాన యాత్రను నిర్వహించారు, చింతకొమ్మదిన్నె మండలం తాడిగొట్ల గ్రామంలోని అవని ఆర్గానిక్స్ ప్రైవేట్ లిమిటెడ్ ను యువ మహిళా అభ్యుదయ రైతులు సందర్శించడం జరిగింది, అక్కడ చిరుధాన్యాల ప్రాసెసింగ్ విధానాన్ని ప్రయోగాత్మకంగా చూపించారు ఆ సంస్థ యజమాని సునీల్ కుమార్ మాట్లాడుతూ చిరుధాన్యాల ఉత్పత్తులకు ఇతర రాష్ట్రాల్లో మంచి డిమాండ్ ఉందన్నారు, తమ సంస్థ నుండి తయారయ్యే ఉత్పత్తులను బెంగళూరు, చెన్నై, పూణే వంటి నగరాలకు పంపించడం జరుగుతుందన్నారు, చిరుధాన్యాలను శుద్ధి చేసి పొట్టు తీసే విధానాలు వాటికి అవసరమయ్యే పరికరాల తయ్యారికి అయ్యే ఖర్చు వివరాలను తెలిపారు, ఇదే యూనిట్ ను కొత్త యంత్రాలతో భారీగా కొప్పర్తి దగ్గర ప్రారంభిస్తున్నామన్నారు, అలాగే చిరుధాన్య ఉత్పత్తులతో కడప రైతు బజార్లో ఔట్ లెట్ యూనిట్ నడుపుతున్న రంగారెడ్డి మాట్లాడుతూ కడప పట్టణంలోని ప్రకాష్ నగర్ లో చిరుధాన్య ఉత్పత్తులు తయారుచేసి నెల్లూరు, కర్నూలు ,అనంతపురం జిల్లాలకు పంపించడం జరుగుతుందన్నారు, వాటితో పాటు కడప రైతు బజార్లో కూడా స్టాల్ నడుపుతూ నెలకు లక్ష రూపాయల వరకు టర్నోవర్ జరుగుతుంది అన్నారు, ఈ కార్యక్రమంలో ఏరువాక కేంద్రం విస్తరణ శాస్త్రవేత్త డాక్టర్ ఎస్ రామలక్ష్మి దేవి డిపిడి ఆత్మ పి పద్మలత ఆధ్వర్యంలో శిక్షణ రైతుల సందర్శన కార్యక్రమం జరిగింది.




